RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

## నమో భారత్ ర్యాపిడ్ రైళ్ల ప్రారంభం




2లో

## నాపై హత్యాయత్నానికి కుట్ర

రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపణలు

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 3. సంచిక :01 మంగళవారం 17 సెప్టెంబర్ 2024 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in

# మీ ఫామ్‌హౌజుల్లో ..
# జిల్లేళ్లు మొలిపిస్తా



- పదేళ్లపాటు తెలంగాణతల్లి విగ్రహం ఎందుకు పెట్టలే
- సచివాలయం ముందు కెసిఆర్ విగ్రహం పెట్టాలని చూశారు
- రాజీవ్ లేకుంటే దేశంలో ఐటి ఎక్కడుండేది
- పదేళ్లపాటు కుటుంబ పాలన చేసి..గాంధీలపై విమర్శలా
- రాజీవ్ విగ్రహాన్ని తొలగించే దమ్ముందా
- రాజీవ్ విగ్రహావిష్కరణ సభలో కెసిఆర్ కుటుంబంపై సిఎం రేవంత్ ఫైర్



కేసీఆర్, ఆయన కొడుకు కెటిఆర్ తెగించి దోచుకున్నారు. ఆ కాలకేయ ముఠా, మిడతల దండు నుంచి తెలంగాణను కాపాడుకుందాం అని రేవంత్ సంచలనంగా విమర్శలు చేశారు.

2లో

## ట్యాంక్ బండ్‌తో పాటు ప్రధాన మండపాల వద్ద దృష్టి

చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాల్సిందేబ్లైండ్ స్పాట్స్, హాట్ స్పాట్లకు సంబంధించి రికార్డు

ఫాలో

నిమజ్జనంపై సమీక్షలో అధికారులకు సిఎం రేవంత్ సూచన



2లో

## జమిలి ఎన్నికల నిర్వహణ అసాధ్యం

మాజీమంత్రి చిదంబరం వ్యాఖ్య



2లో

## గణేష్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

- జీహెచ్ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు ఏర్పాటు
- ఖైరతాబాద్ వినాయకుడి వద్ద మంత్రి పొన్నం పూజలు
- నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి
- మహాగణపతి దర్శనాల నిలిపివేతతో భక్తుల నిరాశ



2లో..

## 40వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం




2035 నాటికి చేరుకోవాలన్న పట్టుదల

గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి

2లో..

## తెలంగాణ తల్లిని అవమానిస్తారా?

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్,మనసాక్షి:** సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న

విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.




2లో

# అక్టోబర్‌లో అర్హులందరికీ
# రేషన్ కార్డులు

విధివిధానాలు ఖరారు చేస్తున్న కేబినెట్ కమిటీ

వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్




2లో

తదుపరి ఢిల్లీ సిఎం ఎవర్నదానిపై చర్చ



2లో

మజ్లిస్‌కు భయపడే విమోచనపై వెనకడుగు



2లో

తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనం

# తదుపరి ఢిల్లీ సిఎం ఎవర్నదానిపై చర్చ

**కేజ్రీవాల్ రాజీనామా నిర్ణయంతో ఉత్కంఠ పార్టీలో పలువురు ప్రముఖుల పేర్లపై చర్చ**

**న్యూఢిల్లీ:** ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ రాజీనామా ప్రకటనతో ఇప్పుడు తదుపరి ఢిల్లీ సిఎం ఎవరన్న చర్చ మొదలయ్యింది. కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్థుడు ఎవర్న చర్చ మొదలయ్యింది.

ఇది నాకు నేను విధించుకునే అగ్నిపరీక్ష. రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా' అంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి పదవి కాలం కొన్ని నెలలు మాత్రమే ఉన్నప్పటికీ.. కీలక అంశాలపై పార్టీ వైఖరిని స్పష్టం చేయాలనే ఉద్దేశంతో ఆప్ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే పార్టీ శ్రేణుల్లో విస్తృత ఆమోదం ఉన్న నాయకుడు లేదా నాయకురాలని సీఎం పదవికి ఎంపిక చేయాలని నాయకత్వం చూస్తోంది. దీంతో కేజ్రీవాల్ వారసుడు ఎవరు? ఆయన జైల్లో ఉన్నంతకాలం ప్రభుత్వాన్ని, పార్టీని చక్కబెట్టిన మహిళా మంత్రి, పార్టీ సీనియకురాలు అతిషిని ఏకగ్రీవంగా ఎంపిక చేస్తారా?. లేక ఇంకెవరికైనా బాధ్యతలు అప్పగిస్తారా?.. ఇలా అనేక ప్రశ్నలు రాజకీయవర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేసులో ఉన్నవారంటూ కొందరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. విద్యాశాఖతో పాటు పలు కీలక శాఖలను నిర్వహిస్తున్న మంత్రి అతిషి సీఎం రేసులో అందరికంటే ముందున్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో ఆమె చదువుకున్నారు. ఢిల్లీలో పాఠశాలల్లో విద్య వ్యవస్థను మెరుగుపరచడానికి ఆప్ ప్రభుత్వం చేసిన కృషిలో ఆమె కీలకంగా వ్యవహరించారు. కల్కాజీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆమె ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీశ్ సిసోడియా అరెస్ట్ అయ్యాక ఆమె మంత్రి అయ్యారు. సీఎం కేజ్రీవాల్, మనీష్ సిసోడియా జైలులో ఉన్నప్పుడు ఆమె పార్టీని నడిపించారు. ఆగస్టు 15న ఢిల్లీ ప్రభుత్వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేందుకు అతిషిని కేజ్రీవాల్ ఎంచుకున్నారు. మంత్రి సౌరభ్ భరద్వాజ్ కూడా ఢిల్లీ సీఎం రేసులో ఉన్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రభుత్వ ప్రభుత్వంలో విజిలెన్స్, హెల్త్ వంటి కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. లిక్కర్ పాలసీ కేసులో సిసోడియా అరెస్టయిన తర్వాత ఆయన కూడా మంచి పేరు పొందారు. గతంలో భరద్వాజ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేశారు. ఆప్ జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్నారు. అగ్రనేతలు జైలులో ఉన్నప్పుడు పార్టీని చక్కబెట్టిన కీలక నేతల్లో ఈయన కూడా ఉన్నారు. ఆప్ జాతీయ కార్యవర్గ, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్న రాఘవ్ చద్దా పేరు కూడా సీఎం రేసులో వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. పార్టీ కీలక నేతల్లో ఒకరిగా ఆయన గుర్తింపు ఉంది. కెరీర్ పరంగా గతంలో ఆయన చా÷–టర్డ÷డ్ అకౌంటెంట్‌గా పనిచేశారు. ఆప్ ప్రారంభమైన నాటి నుంచి ఆయన పార్టీలో కొనసాగు తున్నారు. గతంతో రాజేందర్ నగర్ ఎమ్మెల్యే కూడా పనిచేశారు. పంజాబ్ ఎన్నికల్లో ఆప్ విజయంలో ఆయన కీలక పాత్ర పోషించారు. పార్లమెంట్‌లో కీలక సమస్యలపై గళం విప్పుతారని ఆయనకు మంచి గుర్తింపు ఉంది. పార్టీ సీనియర్ నాయకుడైన కైలాష్ గెహ్లాట్ పేరు కూడా సీఎం రేసులో ఉన్నవారి జాబితాలో వినిపిస్తోంది. వృత్తిరీత్యా ఆయన న్యాయవాది. ఢిల్లీలోని ఆప్ సీనియర్ నాయకుల్లో ఆయన ఒకరిగా ఉన్నారు. రవాణా, ఆర్థిక, గృహ వ్యవహారాలు వంటి కీలకమైన శాఖలను ప్రస్తుతం మంత్రిగా నిర్వర్తిస్తున్నారు. 2015 నుంచి ఢిల్లీలోని నజాఫ్‌గఢ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టు రెండింటిలోనూ ప్రాక్టీస్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. 2005–2007 మధ్య హైకోర్టు బార్ అసోసియేషన్‌లో మెంబర్ ఎగ్జిక్యూటివ్‌గా కూడా పనిచేశారు. ఢిల్లీ సీఎం పీఠం రేసులో ఆప్ వ్యవస్థాపక సభ్యుడిగా ఉన్న సంజయ్ సింగ్ పేరు కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. 2018 నుంచి ఆయన రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. పార్లమెంట్‌లో పలుమార్లు ఆకట్టుకునేలా ప్రసంగాలు చేశారు. ఆప్ ప్రముఖ వ్యక్తుల్లో ఒకరిగా ఉన్నారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుడిగా, జాతీయ కార్యవర్గ, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. కీలక సమస్యలపై పార్టీ వైఖరిని మీడియాకు తెలియస్తుంటారు. నిత్యం మీడియా చర్చల్లో పాల్గొంటుంటారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈయన కూడా అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు.

# మీ ఫామ్‌హౌజుల్లో జిల్లేళ్లు మొలిపిస్తా

**హైదరాబాద్:** తెలంగాణ సచివాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి సుదీర్ఘంగా విమర్శలు చేశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని.. రాష్ట్రాన్ని కాపాడేది కూడా తామే అని రేవంత్ చెప్పారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే.. దాన్ని తీసేస్తామని బీఆర్ఎస్ నేతలు అనడంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా పామ్‌హౌజ్‌లు, ప్రగతిభవన్‌లు, కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టుకున్నారని మండిపడ్డారు. అలాంటి వారు ఇవాళ తెలంగాణ తల్లి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఆ గాడిదలకు బుద్ధి లేదు.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టి చూడండి బిడ్డా.. ఎవడు వస్తాడో రండి.. నేను చూస్తా. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా నేను ప్రతిజ్ఞ చేస్తున్నా. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దేశం అబ్బురపడే రీతిలో మేం ప్రతిష్ఠ చేస్తాం. డిసెంబర్9న తెలంగాణ ప్రకటన వచ్చిన రోజుకు గుర్తుగా సచివాలయంలో ప్రతిష్టామని అన్నారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయులకి విలువ ఇవ్వని సన్నాసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్, ఆయన కొడుకు కెటిఆర్ తెగించి దోచుకున్నారు. ఆ కాలకేయ ముఠా, మిడతల దండు నుంచి తెలంగాణను కాపాడుకుందాం అని రేవంత్ సంచలనంగా విమర్శలు చేశారు. కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా రేవంత్ రెడ్డి తీవ్రంగా, ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ట్విటర్ పిట్ట అయిన కేటీఆర్ కు కంప్యూటర్ తెచ్చిందే రాజీవ్ గాంధీ కదా. లేకపోతే గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునే వాడు. కేటీఆర్ ఐటీ శాఖ మంత్రి అయ్యాడు అంటే అది రాజీవ్‌గాంధీ చలవే. పదవులు, ప్రాణత్యాగం అంటే గాంధీ కుటుంబం మాత్రమే గుర్తుకు వస్తుంది. కేటీఆర్ అయ్య ముఖ్యమంత్రి.. కేసీఆర్ కొడుకు మంత్రి.. అల్లుడు హరీశ్ రావు ఇరిగేషన్ మంత్రి, ఒకరు రాజ్యసభ, మరొకరు ఎమ్మెల్సీ. ఇలా కటుఉంబ పాలన చేసిన వారు గాంధీ కుటుంబ పాలన గురించా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.

కేసీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టిండు. అలాంటిది తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి పదేళ్ల సరిపోలేదా? మీ ఫామ్ హౌస్‌లలో జిల్లేడు మొలిపిస్తా..

అలాగే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం లోపల పెట్టిస్తున్నం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అలాగే చాకలి ఐలమ్మ పేరుతో మహిళా యూనివర్సిటీ, సురవరం ప్రతాపరెడ్డి పేరుతో తెలుగు వర్సిటీకి పేరు పెట్టుకోబోతున్నామని అన్నారు.




## ట్యాంక్ బండ్‌తో పాటు ప్రధాన మండపాల వద్ద దృష్టి

**హైదరాబాద్:** ట్యాంక్ బండ్‌తో పాటు ప్రధాన మండపాలు, చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పర్యవేక్షణతో పాటు ప్రతీ గంటకు ఒకసారి సిబ్బందికి కమాండ్ కంట్రోల్ నుంచి సూచనలు ఇచ్చి అలెర్ట్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని అన్నారు. బ్లైండ్ స్పాట్స్, హాట్ స్పాట్లకు సంబంధించి రికార్డు మెయింటనెన్స్ చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గణెళిష్ నిమమజ్జనం ఏర్పాట్లు, పర్యవేక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈరోజు(సోమవారం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 733 సీసీ కెమెరాలతో నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికు సీపీ ఆనంద్ వివరించారు. హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాల కోలాహలం నెలకొంది. నె÷–లకెస్ రోడ్ వద్ద నిమజ్జనానికి గణనాథులు బారులు తీరారు . పీపుల్స్ ఎ÷–లాజా వద్ద నిమజ్జనాలు ఆలస్యంగా జరుగుతున్నాయి. పీపుల్స్ ఎ÷–లాజా వద్ద ఆరు క్రేన్లను మాత్రమే ఏర్పాటు చేయడంతో ఆలస్యంగా నిమజ్జనాలు జరుగుతున్నాయి. ఒక్కొక్క విగ్రహం నిమజ్జనానికి మూడు గంటలకు పైగా సమయం పడుతోంది. కాగా మహా నిమజ్జనానికి జీహెచ్ఎంసీ తరఫున ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 160 గణెళిష్ టీమ్స్ పని చేస్తున్నాయి. నిమజ్జనానికి మొత్తం 15 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా నిమజ్జనానికి 10 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. నిమజ్జనం మరుసటి రోజు అదనంగా మరో 500 మంది సిబ్బంది పని చేయనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 73 వినాయక పాండ్స్, పెద్ద చెరువుల్లో జీహెచ్ఎంసీ నిమజ్జన ఏర్పాట్లు చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో 468 క్రేన్లు. హుస్సేన్ సాగర్ చుట్టూ 32 క్రేన్లు ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. రేపటి నుంచి మూడు రోజులపాటు జీహెచ్ఎంసీ సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.

# తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనం

**హైదరాబాద్:** తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనమవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందన్న మాటలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించారు. కానీ 9 నెలల మీ పాలన వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. పురుగులు లేని భోజనం కోసం, పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి కోసం, కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రో÷–లడెక్కి నిరసనలు తెలియజేస్తున్నారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, మరోవైపు ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయి. మీ ప్రభుత్వ లెక్కలే ఈ వాస్తవాలను చెబుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1864 ఉంటే, 30లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447 ఉన్నాయి. వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609. అంటే మీ 9 నెలల మీ పాలనలో మొత్తం 26,287 ప్రభుత్వ పాఠశాలలకు గాను దాదాపు 20వేల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. క గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. కేసీఆర్ గారి పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఖ్యాతి గడించిన గురుకులాలు మీ పాలనలో సమస్యలకు నిలయాలుగా మారాయి. గురుకులాల దుస్థితి గురించి వార్తలు నిత్యకృత్యమైనా మీ ప్రభుత్వానికి పట్టింపులేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో కృషి చేసి పటిష్టపరిచిన గురుకులాలను మీ ప్రభుత్వం 9 నెలల్లోనే ధ్వంసం చేసింది. సంక్షేమ హాస్టళ్లను, సంక్షోభ హాస్టళ్లుగా మార్చింది. పరిశుభ్రత లోపించి మురుగు, చెత్త చెదారంతో నిండి కంపు కొడుతున్నాయి. పాఠశాల నుంచి కళాశాల వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా ఏ హాస్టల్ చూసినా దుర్భర పరిస్థితులే ఉన్నాయి. కుక్కకాటు, పాముకాటు, ఎలుక కాట్లతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రతి రోజూ ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటి వరకు 715 మందికి పైగా విద్యార్థులు ఆస్పత్రుల పాలు కాగా, 40పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యంత బాధాకరమైన విషయం ఇది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం అంటూ పేర్కొన్నారు.

# నమో భారత్ ర్యాపిడ్ రైళ్ల ప్రారంభం

## గుజరాత్‌లో ప్రారంభించిన ప్రధాని మోడీ

**అహ్మదాబాద్:** తక్కువ దూరంలో ఉన్న నగరాల మధ్య ప్రయాణ మార్గాన్ని మరింత సులభతరం చేసేందుకు 'నమో భారత్ ర్యాపిడ్ రైళ్ల ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గుజరాత్‌లోని భుజ్–అహ్మదాబాద్‌ల మధ్య తొలి రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు. అయితే, వీటిలో ఛార్జీలు తక్కువని రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఈ మార్గంలో ప్రయాణించే ఏసీ, నాన్–ఏసీ బస్సుల కంటే నమో భారత్ ర్యాపిడ్ రైలు టికెట్ ధరలే తక్కువని స్పష్టం చేసింది. 'భుజ్ నుంచి గాంధీ ధామ్ ఏసీ బస్సు టికెట్ ధర రూ.140 కాగా నాన్–ఏసీ బస్సు రూ.110గా ఉంది. వీటితో పోలిస్తే వందే మెట్రో ఏసీ రైలు టికెట్ ధర రూ.75 మాత్రమే. భుజ్ నుంచి గాంధీధామ్‌కు బస్సు ప్రయాణానికి రెండు గంటలు పడితే నమో భారత్ ర్యాపిడ్ రైల్లో కేవలం 55 నిమిషాల్లోనే చేరుకోవచ్చు' అని రైల్వే అధికారులు పేర్కొన్నారు.



# గణేష్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

**హైదరాబాద్:** గణేష్ నవరాత్రులు విజయవంతమయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ..ప్రభుత్వం తరఫున నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని.. మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఇచ్చినట్లు చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ట్యాంక్ బండ్ చుట్టూ 135, మొత్తం జీహెచ్ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు అందుబాటులో ఉంటాయని వివరించారు. నిమజ్జన ఉత్సవాలకు ప్రజలు సహకరించాలని కోరారు. వీలైనంత వరకు మంగళవారం రాత్రి లోపు నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ చెప్పారు. హైదరాబాద్ జంట నగరాలకు సంబంధించి గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాగణపతి నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లు పొన్నం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొదటిసారి మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చామని తెలిపారు. శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో నిర్వాహకులు పూజ కార్యక్రమాలు చేశారన్నారు. మంగళవారం నిమజ్జన ఘట్టమని.. భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. 360 క్రేన్లు హైదరాబాద్ మొత్తం ఏర్పాటు చేశామని తెలిపారు. మొబైల్ క్రేన్లు కూడా ఉన్నాయన్నారు. అవసరమైన ప్రాంతాలకు తరలించదానికి ప్రత్యేక అధికారులు ఉన్నారని చెప్పారు. ఎక్కడైనా ఏమైనా ఇబ్బంది వస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మంగళవారం ఉదయం ఖైరతాబాద్ వినాయకుడి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని.. ఇప్పటికే పనులు జరుగుతున్నాయన్నారు. సమయానికి నిమజ్జనం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. ఎల్లుండి వర్కింగ్ డే అని ఆలోపు నిమజ్జనం పూర్తి చేసుకుంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# నాపై హత్యాయత్నానికి కుట్ర

**హైదరాబాద్:**తెలంగాణ కోసం చావడానికైనా సిద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని... తనపై జరిగిన దాడి తర్వాత పరిణామాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. తన హత్యకు కుట్ర జరుగుతుందన్న ఆయన.. తాము అధికారంలోకి వస్తే ఎవర్నీ విడిచిపెట్టేది లేదని వార్నింగ్ ఇచ్చారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయించానని సీఎం రేవంత్ రెడ్డి

మాట్లాడటం చాలా దారుణమని అన్నారు. తెలంగాణ బీఆర్ఎస్ వర్సెస్ రేవంత్ రెడ్డి అన్నట్టు రాజకీయం నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ కంటే రేవంత్ రెడ్డిపైనే ఎక్కువ ఫోకస్ చేసి బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. ఇప్పుడు ఏకంగా ఒక ఎమ్మెల్యేను చంపడానికే ఎ÷–లాన్ చేశారని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు ఆ పార్టీ నేత కౌశిక్ రెడ్డి. దాదాపు వారం రోజు నుంచి సాగుతున్న హైడ్రామాలో మరోసారి కౌశిక్ రెడ్డి తీవ్ర కామెంట్స్ చేశారు. ఇది ఇప్పుడు మరోసారి తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయంశమయ్యాయి. కౌశిక్ రెడ్డి తన హత్య గురించే కాకుండా పీసీసీ చీఫ్ అయ్యేందుకు రేవంత్ రెడ్డి తన కాళ్లు పట్టుకున్నారని కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇలా రోజుకో రకంగా మాట్లాడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిపోతున్నారు. తెలంగాణ భవన్‌లో వివేక్‌తో కలిసి మీడియాతో మాట్లాడిన కౌశిక్ రెడ్డి తనను హత్య చేయడానికి మనుషులను పంపించినట్టు రేవంత్ రెడ్డే స్వయంగా ఒప్పుకున్నారని అన్నారు. దీనిపై డీజీపీ, హోంశాఖ సెక్రటరీ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత ఫోన్‌కు గుర్తు తెలియని వ్యక్తులు కాల్స్ చేసి చంపేస్తామని

బెదిరిస్తున్నారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు తనకు ఏమైనా జరిగితే దానికి రేవంత్ రెడ్డే బాధ్యుడు అవుతారని హెచ్చరించారు. వందల మంది పోలీసులు సహకారంతోనే తనపై దాడికి యత్నించారన్నారు. తాను తెలంగాణ కోసం చావడానికైనా సిద్ధమని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అప్పుడు ఒక్కొక్కరి సంగతి చూస్తామని హెచ్చరించారు.

## 40వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

**గాంధీనగర్:** తెలంగాణ రాష్ట్రం 2035 నాటికి 40,000 మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సోలార్ పవర్‌తో నిరంతర విద్యుత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అలాగే రైతులకు సోలార్ పవర్ ద్వారా అందించే కార్యక్రమం చేపట్టామని అన్నారు. గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన ప్రారంభమైన నాలుగో ప్రపంచ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న మార్గాలు.. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరించారు. రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సిటీ, ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఇంటెలిజెన్స్ సిటీ, ఫ్యూచర్ సిటీ సుస్థిర సాంకేతికత చుట్టూ రాష్ట్రాభివృద్ధి కేంద్రీకృతమై ఉంది. కీలక పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేయడానికి ప్రాంతీయ రింగ్ రోడ్డు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో రెండు ప్రధాన హైడ్రో ప్రాజెక్టులు ఉన్నాయని, ఇక్కడ పంప్డ్ స్టోరేజ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఇంకా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపే వారంతా హైదరాబాద్‌కు రావాలని డిప్యూటీ సీఎం కోరారు.

## అక్టోబర్‌లో అర్హులందరికీ రేషన్ కార్డులు

**హైదరాబాద్:** రేషన్ కార్డులు, హెల్త్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. అక్టోబర్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది. సోమవారం కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. తెల్ల రేషన్ కార్డు అర్హులు ఎవరనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల నిబంధనలు ఎలా ఉండాలని పార్టీలకు లేఖ రాశామన్నారు.. కొంత మంది ప్రజాప్రతినిధులు విలువైన సూచనలు చేశారు. వచ్చిన సూచనలన్నీ సమావేశంలో చర్చించామని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. అందరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చింది..అవి కూడా బై ఎలక్షన్ వచ్చిన నియోజకవర్గాల్లోనే రేషన్ కార్డులు ఇచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్రమంతా ఏ నాడు రేషన్ కార్డులు ఇవ్వలేదు . మేం పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేస్తాం. సెప్టెంబర్ 21 నమరోసారి కేబినెట్ సబ్ కమిటీ భేటీ ఉంటుంది. ఈ నెలాఖరులోగా కేబినెట్ కమిటి రిపోర్ట్ ఇస్తుంది. అక్టోబర్ లో అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రులు వెల్లడించారు.

## మజ్లిస్‌కు భయపడే విమోచనపై వెనకడుగు

**కరీంనగర్:** మజ్లిస్‌కు భయపడి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచనను జరపడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. కెసిఆర్ తరహాలోనే రేంవత్ ప్రభుత్వం సాగుతోందన్నారు. తెలంగాణ ఉద్యమం అంటే మజ్లిస్‌కు వ్యతిరేకమా అని అన్నారు. అసలు రజాకార్ల పార్టీయే మజ్లిస్ అని అన్నారు. కరీంనగర్ జిల్లాలో పర్యటించిన కేంద్ర మంత్రి బండిసంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణెళిష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.. హిందువుల పండుగులకే ఆంక్షలు, బంధనలు ఎందుకు అని ప్రశ్నించారు. సెప్టెంబరు 17వ తేదీన నరేంద్ర మోడి పుట్టినరోజు దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలలో జరుపుకోవాలన్నారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవం.. తెలంగాణకి స్వాతంత్య్రం వచ్చినరోజు అన్నారు. రజాకార్ల అరచకాలని మనం ఎప్పుడూ మరిచిపోలేం.. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ కూడా తెలంగాణ విమోచన దినోత్సవం జరుపడం లేదని విమర్శించారు. ఎంఐఎం పార్టీకి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు భయపడి సెప్టెంబర్ 17ని జరపడం లేదన్నారు. వీరుల బలిదానాలని, త్యాగాలని బీఆర్ఎస్, కాంగ్రెస్ మరిచిపోతున్నాయని బండి సంజయ్ అన్నారు. ఇక, అసదుద్దీన్ ఓవైసీ పేదల గొంతుక ఎలా అవుతాడని రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఎవరికి సేవ చేసాడు, ఓవైసీ కాలేజీని హైడ్రా ఎప్పుడు కూల్చుతుంది అని అడిగారు. ఎవరూ అధికారంలో ఉంటే వారి సంకలోకి వచ్చి కొమ్ముకాసే పార్టీ ఎంఐఎం.. మేమంతా సర్దార్ పటేల్ వారసులం.. మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆగష్టు 15 లాగా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతామని ఆయన అన్నారు. మొన్నటిదాక హైడ్రా లొల్లి, ఇప్పుడు విగ్రహాల లొల్లి.. ఆరు గ్యారంటీల అమలు నుంచి దృష్టి మరల్చడానికే ఈ విగ్రహాల లొల్లి అని మండిపడ్డారు. ఓటుకు నోటు కేసు బీఆర్ఎస్ చేతిలో ఉంది.. ఫోన్ ట్యాపింగ్ కేసు కాంగ్రెస్ చేతిలో ఉంది.. అందుకే లోపాయకారి ఒప్పందం చేసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పరిపాలన దినోత్సవం అంటే ఒప్పుకోం.. తెలంగాణ విమోచన దినోత్సవం అనడానికి కాంగ్రెస్ కి భయమెందుకు అని బండి సంజయ్ మండిపడ్డారు.

## జమిలి ఎన్నికల నిర్వహణ అసాధ్యం

**మాజీమంత్రిచిదంబరం వ్యాఖ్య**

**న్యూఢిల్లీ:** జమిలి ఎన్నికలు అసాధ్యమని, ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కావని మాజీకేందరమంత్రి చిదంబరం వ్యాఖ్యానించారు. మూడోసారి కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే 'జమిలి' ఎన్నికలు మొదలవుతాయంటూ జరుగుతున్న ప్రచారంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పట్లో 'ఒకే దేశం ఒకే ఎన్నికల' అమలు అసాధ్యమని మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ప్రస్తుత రాజ్యాంగ ప్రకారం దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే కనీసం ఐదు సవరణలైనా చేయాల్సి ఉంటుందని చిదంబరం అన్నారు. రాజ్యాంగ సవరణలను లోక్‌సభలో కానీ, రాజ్యసభలో కానీ ప్రవేశపెట్టేందుకు తగినంత సంఖ్యాబలం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వద్ద లేదని అన్నారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలు' ప్రతిపాదనను ఇండియా కూటమి పూర్తిగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు' ప్రతిపాదన బీజేపీ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో కీలకంగా ఉంది. గత నెల స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలోనూ ప్రధానమంత్రి మోదీ ఈ అంశాన్ని ప్రస్తావించారు. తరచు జరిగే ఎన్నికలు దేశ ప్రగతికి అవరోధ మవుతాయని అన్నారు. జమిలి ఎన్నికలు ఇప్పటి అవసరమని స్పష్టం చేశారు.

# బాంబు స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు.

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 16 మనసాక్షి**



జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో సోమవారం బాంబు డిస్పోజల్ పోలీస్ బృందం, బాంబుడాగ్ స్క్వాడ్ ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా గణేష్ మండపాల దగ్గర, ప్రార్థన మందిరాల వద్ద, గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే పెద్ద చెరువు వద్ద, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించారు.

ఎక్కడైనా అనుమానాస్పదంగా లేదా రెండు మూడు రోజులు ఒకే చోట వాహనాల నిలిపి ఉంచిన బ్యాగులు కనపడిన, ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించిన అట్టి సమాచారము సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయులు సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలంతా కులమతాలకతీతంగా శాంతియుతంగా పండుగలు జరుపు కొన్ని మతసామరస్యాన్ని చాటాలని ఎస్పీ కోరారు.

# భక్తి గల స్త్రీలు దేవునికి విలువైన వారు

## దైవ క్రమంలో కుటుంబాన్ని కట్టుకోవాలి

## బోనకల్లు దైవ సేవకురాలు శారోను

**మదనపల్లె, సెప్టెంబరు 16, మన సాక్షి:**



స్త్రీ పురుష సమ్మేళనమే సమాజమని నమ్మకమైన స్త్రీలు అటు కుటుంబానికి ఇటు దేవునికి ప్రశస్తంగా నిలుస్తారని ఖమ్మం జిల్లా బోనకల్లు దైవసేవకురాలు, మదనపల్లెకి చెందిన బొంతల తిమోతి (ఖమ్మం తిమోతి) కుమార్తె శారోను పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా అంగళ్లు సీయోను ప్రార్థన మందిరంలో అక్కడి ప్రధాన దైవ సేవకులు విక్టర్ వేదనాయకమ్ ఆధ్వర్యంలో యోహోవా యందు భయభక్తులు గల స్త్రీ కొనియాడబడును అనే అంశంపై స్త్రీల కొరకు ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ముఖ్య అతిధిగా ఆమె సందేశమిస్తూ స్త్రీ లేని ఇళ్లను, సమాజాన్ని ఊహించలేమన్నారు. బిడ్డకు తొలి గురువు తల్లేనన్నారు. నేటి రోజుల్లో మహిళల పట్ల వివిధ భయంకర సంఘటనలు జరుగుతుండడం ఎంతో విచారకరమన్నారు. ఆందోళనకరంగా ఉందన్నారు. దేవుని నమ్మకం ఆపై దైవ క్రమంలో కుటుంబాన్ని నిర్మించుకోవాలన్నారు. బాహ్య సౌందర్యం కన్నా అంతరంగ సౌందర్యం గొప్పదని బైబిల్ చెబుతోందన్నారు. నడవడికలో నమ్రత, పిలుపులో అప్యాయత, మాటలో ఆదరణ, చూపులో వినయం, అలంకరణలో సాత్వికత ఇవి మహిళలకు వన్నె తెస్తాయన్నారు. బైబిల్ లో ఎందరో మహిళలు దేవుని భయం కలిగి అద్భుత కార్యాలు చేశారన్నారు. శారా, రాహాబు, రూతు, మరియ, మార్త, అభీగయీలు, ఎస్తేరు, దెబోరా, మగ్దలేనె మరియ, హన్నా, ఎస్తేరు తదితరులు విశ్వాసంలో మాదిరికరంగా నిలిచారన్నారు. ప్రవర్తన, నడవడికతో గౌరవాన్ని ఇనుమడింపజేశారన్నారు. దేవుని యందు భయభక్తులతో జీవించేవారికి మెండైన ఆశీర్వాదాలతో పాటు దేవాధిదేవుని కృప లభిస్తుందన్నారు. ప్రార్థనా పూర్వకమైన జీవితం ధన్యకరమన్నారు. ఈ కూటమిలో అన్నమయ్య, చిత్తూరు జిల్లాల నుండి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బజరంగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు

**నాచారం,సెప్టెంబర్16,మన సాక్షి:**



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నాచారం రాఘవేంద్ర నగర్ బజరంగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి దర్శనం చేసుకున్నారు. అనంతరం బజరంగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకులు రాజు %ద% ఫ్రెండ్స్, జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి కి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ ప్రజలు ఏ కార్యక్రమం చేసిన ముందుగా గణపతి పూజ తోనే ప్రారంభిస్తారని గుర్తు చేశారు. ఈ నవరాత్రులు అందరూ భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించి చివరి రోజున గంగమ్మ ఒడిలోకి చేరుస్తారు అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వినాయకుని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో రవి, కుమార్, దినేష్, నరసింహ, జై కుమార్, శ్రీనివాస్, రాజు, ప్రశాంత్, మహేష్, రాజేందర్, సంతోష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 16, మన సాక్షి :**

నాగార్జున సాగర్ నందికొండ మునిసిపాలిటీలో ఆరు గారెంటీల పథకాలలో భాగమైన మహాలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారము పైలాన్ సంఘమిత్ర లో నిర్వహించిన కార్యక్రమానికి నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ పాల్గొని గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్ పత్రాలను అర్హులైన లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ పథకం కింద ప్రభుత్వం అర్హులైన వారికి రూ. 500కే సిలిండర్ అందిస్తోందని, అభయహస్తంను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని, జాబితాలో లేని వారు దరఖాస్తు చేసుకోవా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర ఈఓ వెంక టయ్య,, తిరుమల కొండ శీను, కృష్ణ ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 మన సాక్షి:**



మండలం లోని మంగాపురంతండా కు చెందిన సీపీఎం నాయకురాలు భూక్యా సరోజిని (58) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్యా కృష్ణ, ఆయన సతీమణి ఇటీవల బైక్ పై వెళ్తుండుగా, కూసుమంచి మండలం లో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భార్య భర్తలకు తీవ్ర గాయాలైయ్యాయి. అప్పటి నుంచి ఖమ్మం లోని ఓ ప్రవేట్ హాస్పిట్ లో చికిత్స పొందుతున్న సరోజిని సోమవారం మృతి చెందింది. మృతురాలికి కుమారుడు, భర్త ఉన్నారు. ఆమె మృతదేహం ను మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్, సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి. ఏటుకూరి రామారావు. కట్టెకోల -వెంకటేశ్వర్లు, సామాల మల్లిఖార్జున్, కిరణ్, ఇస్లావత్ రామారావు, . రమణ ధీరావత్ నాగేశ్వరరావు , గిరిబాబు, మల్లికార్జున రావు, తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. సతీవియోగం కు గురైన కృష్ణ ను ఓదార్చారు.

# గంగమ్మ ఒడిలోకి గణపయ్య

**టేక్మాల్ సెప్టెంబర్ 16 మన సాక్షి**



టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలోని జై హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండపం వద్ద కొలువుదీరిన గణపయ్యకు సోమవారం వేద పండితులచే తొమ్మిది రోజులపాటు ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించరు. వినాయక నిమజ్జనన్ని ఊరేగింపు వేడుకతో పురవీధుల గుండా శోభ యాత్ర కొనసాగింది.

గణేష్ నిమజ్జన వేడుకల్లో యూత్ సభ్యులు గోపాల కలువలు ఉట్టి కొట్టారు. మహిళలు బాలికల, చిన్నారుల కోలాటం ఆటలు అందరిని ఆకర్షించాయి. నిమజ్జన వేడుకల్లో మహిళలతో పాటు చిన్న పెద్ద తేడా లేకుండా కుల మతాలకు అతీతంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారుల ఆటలను,తిలకించారు. నవరాత్రి ఉత్సవ నిర్వాహకులు నిమజ్జన వేడుకలకు హాజరైన గ్రామస్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. అనంతరం లడ్డు,సేపు, వేలం పాటలో పలువురు వినాయకుని యొక్క ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అనంతరం గ్రామంలోని దేవతల చెరువులో గణపయ్యను నిమజ్జనం చేయడం జరిగింది.

# వల్లాల గౌడ సంఘం అధ్యక్షులుగా భూపతి వెంకటేశ్వర్లు

**శాలిగౌరారం,సెప్టెంబర్ 16,మన సాక్షి:**



శాలిగౌరారం మండలం వల్లాల గ్రామ గౌడ సంఘం అధ్యక్షులుగా భూపతి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి తన శాయా శక్తుల కృషి చెస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ధూమ్ర వర్ణుడు గా మరకత శ్రీ లక్ష్మీ గణపతి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 17 మనసాక్షి**



మరకత శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ధూమ్ర వర్ణుడు రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి స్వామివారికి సుప్రభాత సేవ, లక్ష్మీ గణపతి, రుద్ర, మృత్యుంజయ హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నవరాత్రి మహోత్సవాల సందర్భంగా నేడు మహా

పూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయని భక్తులు పాల్గొ ని తీర్థ ప్రసాదాలు పొందాలని ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరి సత్యనారాయణ శాస్త్రి కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# ఎంపి మిథున్ రెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు

**రామసముద్రం,సెప్టెంబర్ 16,మన సాక్షి:**

ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని మండలం లోని వైసీపీ నాయకులు సోమవారం పుంగనూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపి మిథున్ రెడ్డి మాట్లాడుతూ మీకు అండగా ఉంటానని ఆదర్యపడకన్నారు. ఎళ్ల వేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈసమావేశంలో పాల్గొన్నా నాయకులు మండల జడ్పీటీసీ రామచంద్రారెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, కొండూరు కృష్ణా రెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, మినికి సుబ్బారెడ్డి, పాపిరెడ్డి, రమణ, చెంగప్ప, వెంకటేష్, రెడ్డివీరేగౌడ్, బయారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం గణపతి శోభయాత్ర.

**ధర్మారం సెప్టెంబర్ 16 మన సాక్షి**



ధర్మారం ఆర్యవైశ్య సంఘం గణపతి శోబయాత్రలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు కుటుంబంతో సభ్యుల తోసహా పిల్లలతో ఊరేగింపు చేశారు. ఈరోజు 1000 మందికి క్లోరోపాకెట్లు ఇస్తారని చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మర్కేట్ కమిటీ డైరెక్టర్ ఎలగందుల అశోక్. జైన రాజమౌళి. తాటి పెల్లి ఈశ్వర్. జైన ఈశ్వర్. అరవపల్లి రవీందర్. సంతోష్. భూమయ్య పెద్ది ఉమాకర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

**శేరిలింగంపల్లి (సెప్టెంబర్ 16)మన సాక్షి**



గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. చిన్న అంజయ్యనగర్‌లోని ఓ హోటల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన విద్యార్థిని (23). హైదరాబాద్‌లో గణేశ్ వేడుకలను చూసేందుకు రెండు రోజుల క్రితం ముగ్గురు స్నేహితులతో కలిసి ఆమె నగరానికి వచ్చారు. వీరిలో ఓ యువతి, మరో ఇద్దరు యువకులు ఉన్నారు. వీరంతా చిన్న అంజయ్యనగర్‌లోని హోటల్‌లో దిగారు. ఆదివారం రాత్రి భోజనం ముగించుకుని స్నేహితులు బయటకు వెళ్లారు. తనకు తలనొప్పిగా ఉందని విద్యార్థిని వారి వెంట వెళ్లకుండా హోటల్ గదిలోనే ఉండిపోయింది. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు స్నేహితులు తిరిగి వచ్చారు. గదికి లోపలి నుంచి గడియ వేసుకుని ఎంతకీ తీయలేదు. హోటల్ సిబ్బందికి చెప్పడంతో వారు మాస్టర్ కీతో తలుపు తీశారు. విద్యార్థిని లోపల ఫ్యానుకు ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

# మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి (సెప్టెంబర్ 16)మన సాక్షి**



చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ కాలనీ లో రోడ్డు కుంగి అకస్మాత్తుగా ఏర్పడిన భారీ గుంతను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ ,జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఓపెన్ నాలలోని నీరు డ్రైనేజి మ్యాన్ హోల్ లోకి చేరడంతో 5 మీటర్ల పొడవు, 2 మీటర్ల లోతులో రోడ్డు కుంగిపోవడంతో భారీ గుంత ఏర్పడినది అని , ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని,వాహన దారులకు, పాదచారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా గుంత వైపు వెళ్లకుండా గుంత చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని, బారికేడ్లు ఏర్పటు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు రోడ్డు ను అందుబాటులో కి తీసుకురావాలని,రోడ్డు పై గుంత ఏర్పడగా వెంటనే రోడ్డు మరమత్తులు చేపట్టి,రోడ్డు పునరుద్ధరణ చర్యలు తీసుకొని, రోడ్డు పై వాహనాల రాకపోకలు సాఫీగా సాగేల చర్యలను తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలిపారు. మళ్ళీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూడలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం బ్రిజేష్ కుమార్, డిజిఎం వేంకటేశ్వర్లు , మేనేజర్ బిక్కు లాల్ , ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కృష్ణ రావు, భవాని మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డిసిసి అధ్యక్షుడు జన్మదిన వేడుకలు.

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 16 మనసాక్షి :-**



జిల్లా కేంద్రంలో సోమవారం మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మరియు శివ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం సాయి విజయ కాలనీలో షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం పట్టణంలోని భారంభవి దగ్గర శివాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని తర్వాత పల్ల వీధిలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ర్యాలీగా పురవీధులను గుండా వెళ్లి నర్సిరెడ్డి చౌరస్తాలో శివకుమార్ రెడ్డి కి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత పట్టణంలోని మెట్రో గార్డెన్లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. అలాగే నారాయణపేట వ్యవసాయం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం మెట్రో గార్డెన్ లో నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్య నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రాంపురం శివారెడ్డి, వైస్ చైర్మన్ గా కొనంగేరి హనుమంతు మరియు మిగతా డైరెక్టర్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి , మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మరియు మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి సమక్షంలో నూతన వ్యవసాయ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, కౌన్సిలర్లు మహేష్, సలీం ఇతర ప్రజాప్రతినిధులు, మరియు చిట్టెం మరియు కుంభం అభిమానులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్ బిసి పెండింగ్ పనుల సందర్శనకు డిప్యూటీ సీఎం రాక..!

- హెలిప్యాడ్,సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

దేవరకొండ,సెప్టెంబర్ 16,మన సాక్షి :

ఉమ్మడి నల్గొండ పెండింగ్ పనులపై 20న శ్రీశైలం ఎడమ గట్టు టన్నెల్ ప్రాజెక్టు ఎస్ఎల్ బిసిను సందర్శించడానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క విచ్చేయుచున్న సందర్భంగా సోమవారం అచ్చంపేట మండల పరిధిలోని మన్నేవారి పల్లి దగ్గర ఎస్ఎల్ బిసి పెండింగ్ ప్రాజెక్టును సందర్శించి,పార్టీ శ్రేణులు మరియు అధికారులతో కలిసి హెలిప్యాడ్ స్థలాన్ని మరియు సభ స్థలాన్ని పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరవు పీడిత నల్గొండ జిల్లాకు సాగునీరు అందించాలన్న దశాబ్దాల కల ఇంకా కలగానే మిగిలిపోయింది అన్నారు. ఆ కలతీరడానికి ఉమ్మడి నల్గొండ రైతంగా ఇంకా ఎదురుచూపుల్లోనే గడుపుతోంది అన్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ ను వినియోగించుకుని నల్గొండ జిల్లాలో ప్రధానంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీటిని, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీటి అందించాల్సిన శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ ( ఎస్ ఎల్ బి సి ) ప్రాజెక్ట్ పరిస్థితి గత పాలకులు ఒక అడుగు ముందుకు, వంద అడుగులు వెనక్కి అన్న చందంగా తయారైంది అని పేర్కొన్నారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రాజెక్టు ప్రతిపాదనలు, శంకుస్థాపనల చరిత్ర చాలా పాతది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో




2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా తర్వాత నేను డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టాక మొదలైన సాగునీటి ప్రాజెక్టుల జలయజ్ఞం లో భాగంగా కార్యరూపం దాల్చింది అని అన్నారు. 3లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో పనులు మొదలయ్యాయి అని అన్నారు.నిర్ణీత గడువు మేరకు ప్రాజెక్టు పనులు మొదలయ్యాక నాలుగేళ్లకు పూర్తికావాల్సి ఉన్నా ఇప్పటికీ అతీగతీ లేకుండా పోయింది అన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ (ఆనాటి టీఆర్ఎస్) ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉన్నా ఒక్క అడుగూ ముందుకు పడలేదు. ఈ ప్రాజెక్టులో కాల్వలు తవ్వాల్సిన ప్రాంతమంతా నల్లమల రిజర్వు అటవీ ప్రాంతంలో ఉండడంతో ప్రాజెక్టు పట్టాలు ఎక్కడానికి ప్రతిబంధకంగా మారింది అన్నారు.

**రెండు దశబ్దాలు తర్వాత కొనసాగుతున్న పనులు:**

శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టును 2004లో చేపట్టినా ఇంకా పెండింగులోనే ఉంది అన్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి సొరంగం ద్వారా నీటిని తీసుకుని నల్గొండ జిల్లా పరిధిలోని చందంపేట మండలం తెల్దేవర్ పల్లి వద్ద నీటిని బయటకు పోయడానికి మొత్తంగా సుమారు 44 కిలోమీటర్ల (43.930కి.మీ) మేర సొరంగం తవ్వాల్సి వచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజించిన భక్తులు

## . డప్పు చప్పులతో నృత్యాలతో నిమజ్జనం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 మన సాక్షి:



మండలం లోని వివిధ గ్రామాలో సోమవారం వినాయక చవితి వేడుక-1 అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేళతాళా-. డీజే సౌండ్స్ నడుము అటా పాటలతో సందడి చేశారు. యువత, చిన్నారులు, మహిళలు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మండలం లోని నే- కొండపల్లి, చెరువుమాధారం చెరువు-1 లో, పైనంపల్లి, సుర్దేపల్లి ఏటి పరివాహక ప్రాంతంలో దాదాపు 90 విగ్రహా-ను నిమజ్జనం చేశారు. మండలం లోని కోనాయిగూడెం తో ముత్యాచ్మ గుడి సెంటర్, (ప్రధాన సెంటర్ దుకాణం సెంటర్) లో ఉన్న విగ్రహా-1) నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాలో మేడికొండ బా-కృష్ణ బిండె పోలీసు, గంపల రారాజు, కృష్ణయ్య, చెరుకుపల్లి శ్రీనివాసరావు, గడ్డ రవి తదితరు- నిమజ్జన వేడుక ను సందడి గా చేశారు. మండలంలో ఎంపీడీఓ యర్రయ్య, తహశీల్దార్ జాదవ్ చూనిక్ఆవు, ఎస్సై పి.సంతోష్ తదితరు-9 పర్యవేక్షణ చేశారు..

# గణేష్ ఉత్సవాలతో ఐక్యత చాటాలి.

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.

నారాయణ పేట టౌన్, సెప్టెంబర్ 16 మనసాక్షి :-



ప్రజలంతా గణేష్ ఉత్సవాలతో కుల మతాల మధ్య భేదం లేకుండా ఐక్యత చాటాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో సోమవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా పాల్గొని గణేష్ విగ్రహం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... వినాయక ఉత్సవాలు కోటకొండ గ్రామంలో ఇంత పెద్ద మొత్తంలో జరుపడం చాలా సంతోషదాయకమైన విషయం అని తెలిపారు. ఆ విఘ్నేశ్వరుని కృపతో తమ అనుకున్న పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని తాము అనుకున్న కోరికలు నెరవేరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. ప్రజలంతా శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు. అలాగే గ్రామాలలో చిన్నచిన్న గొడవలు జరుగుతూ ఉంటాయి అలాంటివి పట్టించుకోకుండా పండుగలు ఉత్సవాల సమయంలో చిన్న పెద్ద, ధనిక, బీద తేడా లేకుండా అందరూ సంతోషంగా కలిసిపోయి ఉత్సవాలు జరుపుకోవడం గొప్ప సంతోషాన్నిస్తుందని తెలిపారు. అదే ఉత్సాహంతో గ్రామంలో ఐక్యమత్యంతో ఉండాలని ఎస్పీ తెలిపారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్పీ ని సన్మానం చేసి, మెమెంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్, పేట రూరల్ ఎస్ఐ రాముడు, బిజెపి జిల్లాఅధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, విశ్వ హిందూ పరిషత్ ప్రచార ప్రముక్ పగడకుల బాలస్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు మహా అన్నప్రసాద వితరణ

వేములపల్లి సెప్టెంబర్ 16: మన సాక్షి



మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామ ఎస్సీ కాలనీ చెందిన స్పందన యూత్ యువకులు ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా బృందాలచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎమ్మార్వో దైద నాగయ్య విచ్చేసి విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు అనంతరం వల్లంపట్ల పోషయ (జూనియర్ అసిస్టెంట్)ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. అనంతరం రిటైర్డ్ ఎంఆర్ఓ మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగాఉందన్నారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతోజరుపుకుంటూ గ్రామ అభివృద్ధి కోసం పూజలు,అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వల్లంపట్ల సీమోను, పటేల్ ముత్తయ్య, వల్లంపట్ల లింగయ్య, చిన్న ప్రవీణ్, తక్కెలపల్లి అంబేద్కర్, వల్లంపట్ల వెంకన్న,అశోక్ బిఆర్ఎస్ మండల యువజన నాయకుడు వలంపట్ల భరత్,రేవంత్, అధిక సంఖ్యలో భక్తులు సేవకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలి




మిర్యాలగూడ, సెప్టెంబర్ 16, మన సాక్షి:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు స్థానిక హౌసింగ్ బోర్డులో ఆయా వార్డుల శాఖల మహాసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా వార్డులలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమంలో ద్వారా ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకురావాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ కార్యకర్తలు ఆయన వార్డులలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలను సమీకరించి ప్రజాద్యమాలు చేయాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రను ప్రజలకు వివరించి చైతన్యపరచాలన్నారు. మహాసభల ద్వారా నూతనంగా ఎన్నికైన కమిటీలు పార్టీ బలోపేతం కోసం పాటుపడాలని కోరారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగదీశ్ చంద్ర వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సీనియర్ నాయకులు గాదె పద్మ, జిల్లా కమిటీ సభ్యులు పరుశు రాములు, వరలక్ష్మి,ఎండి అంజాద్, నాయకులు అరుణ గాయం వెంకటరమణారెడ్డి, అమీనా బేగం, రాజ్యం, వెంకన్న, అచ్చాలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో వైభవంగా గణేష్ నిమజ్జనం

మిర్యాలగూడ , సెప్టెంబర్ 16 , మన సాక్షి :



నల్గొండ జిల్లా మిర్యాలగూడలో సోమవారం గణేష్ నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద లడ్డూల వేలం పాటలు సాగాయి. నిమజ్జను ఉత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. రెడ్డి కాలనీ కోదండ రామాలయంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం లో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక శాసనసభ్యులు బిఎల్ఆర్ మాట్లాడుతూ వినాయకుని పూజించుకోవడం వల్ల మనం చేసే అన్ని పనులలో విఘ్నాలన్ని తొలగిపోయి ఆ వినాయకుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరుకుంటున్నాను అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ మట్టి గణపతి పూజలు చేసి పర్యావరణాన్ని కాపాడాలని, దేశ ప్రజలందరికీ మన మిర్యాలగూడ నియోజకవర్గం ఆదర్శప్రాయంగా ఉండాలని ఈ కోదండ రామాలయంలోని గణపతి మట్టి విగ్రహాన్ని ఆలయంలోని అభిషేకాలు చేయడం చాలా బాగుందన్నారు. ఇదే విధంగా ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ గణపతి నిమజ్జనంలో పాల్గొనాలని, ఆ విధంగా ఉండటానికి మన పట్టణంలో మరియు పరిసర ప్రాంతాల్లో వచ్చే సంవత్సరం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను తీసుకునే విధంగా అందరికీ చెప్పాలని వారన్నారు. కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కాలనీ కోదండ రామాలయంలో గణపతి విగ్రహాన్ని నవరాత్రులు పూజలు చేసి ఈరోజు గుడిలోని ఈశాన్యం మూలలో గణపతి ప్రతిమను ఊరేగింపుగా తీసుకొని వచ్చి ఆవు పాలు, పెరుగు, తేనె, ఆవు నెయ్యి, పంచదార, పంచామృతం , పన్నీరు, కొబ్బరి బోండాలు, పసుపు, కుంకుమ, విభూదిలతో అభిషేకిస్తూ నిమజ్జనం చేయడం జరిగిందన్నారు.

పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులను పైడిమర్రి నర్సింహారావు, మందడి రవీందర్ రెడ్డి, తాళ్ల వెంకట్ రెడ్డి, రంగా శ్రీధర్, ప్రముఖ వ్యాపారవేత్త పైడిమర్రి సురేష్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు గార్లపాటి పండిత్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పాదూరు ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి పుట్టా దయాకర్ రెడ్డి, బొజ్జమోహన్ రెడ్డి, మోహన్ రామ్ రెడ్డి, బండారు నరసింహ, నామిరెడ్డి రమేష్ రెడ్డి, కిషోర్ రెడ్డి, పసుపులేటి రాజు, ఓరుగంటి శివ, సముద్రాల మదన్ కుమార్ పాల్గొన్నారు.

# కాళికా మాత దేవాలయం ప్రారంభోత్సవం

కంగ్టి, సెప్టెంబర్ 16, మన సాక్షి :-

కంగ్టి మండల రాజారామ్ తాండ పరదిలోని సాధు తాండలో శనివారం నుంచి సోమవారం వరకు పురోహితులతో మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్టపానకు పూజలు నిర్వహించారు.ఈ మందిరాన్ని విజయ్ మహారాజ్ నిర్మించిన శ్రీ మహంకాళి,అమ్మవారి గుడిని, ప్రారంభించి సోమవారం శిఖరము ఎక్కించారు.ఈ ప్రారంభోస్తవమ్లో బంజారా పిటాది పతి, శీస్సులు శేఖర్ మహారాజ్, ఆల్ ఇండియా సాధు ప్రతినిధి సంగ్రామ్ మహారాజ్, ఝూప మహారాజ్,లు సరిచంద్ మహారాజ్ లు పాల్గొని విగ్రహం, శిఖరము ప్రతిష్టపన చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడచు కోవాలని,తల్లి దండ్రులను పూజించాలని,అందరు ఐక్య మత్యంతో ఉండాలని, ఒకరికి ఒకరు గౌరవించాలని, సూచించారు. దైవ మార్గంలో నడవడిక వలన అందరు సంతోషంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు పిల్లలకు విద్యాను నేర్పించాలని, ఉన్నత చదవును చదువుకొవాలని సూచించారు. అలాగే బంజారా కాశీ ఐనా పౌరదేవికి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ,ఈ నెల 26వ తేదీన నంగరా భవన్ ప్రారంభో త్సవానికి పౌర దేవికి వస్తున్నారాని,ఇక్కడి బంజారా సహోదరులు రావాలని కోరారు.అదేవిదంగా, కొండాపూర్ హనుమాన్ మందిర్ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు సనాతన ధర్మమ్ లో నడవాలని మద్య పానంకు దూరంగా ఉండాలాలి, జీవహింస చేయకూడదని, ఒక్కరికి ఒక్కరు గౌరవించాలని, దివాను సారం పొందాలని భక్తులకు ఉపదేశన్నిచ్చారు. తదనంతరం అన్నప్రసాదం స్వికరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామల భక్తులు పాల్గొన్నారు.



# జై భారత్ యూత్ క్లబ్ గణపతి నవరాత్రులు

మేడిపల్లి, సెప్టెంబర్16 మన సాక్షి

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో జై భారత్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భాగంగా గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త శ్రావంతికిషోర్ గౌడ్,3వ డివిజన్ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్,తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి



:శంకర్‌పల్లి: సెప్టెంబర్ 16: (మన సాక్షి):

విఘ్నాలు తొలగించే మహా గణనాథుని చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ అన్నారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లంబోదరునికి జ్యోతి భీమ్ భరత్ ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచే గణనాథునికి చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో, పాడిపంటలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం మండల మన సాక్షి జర్నలిస్ట్ గండేటి రాజేష్ గౌడ్, రాజశ్రీ దంపతులు ఏర్పాటుచేసిన అల్పాహారంలో జ్యోతి భీమ్ భరత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, జర్నలిస్టులు, మహిళలు పాల్గొన్నారు.

# నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

**- రేఖ బోయలపల్లి దంపతులు**

**అర్వపల్లి,సెప్టెంబర్ 16,మన సాక్షి:**



మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో, పాడిపంటలతో కలకాలం చల్లగా ఉండాలని యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు కలగాలని జాతీయ టెన్నిస్ క్రీడాకారిని, రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, రేఖ బోయినపల్లి దంపతులు సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సినీ పరిశ్రమ నేపథ్యం కలిగిన సంగీత దర్శకుడు అగస్త్య బోయినపల్లి, రేఖ దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. రేఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్కూలు బ్యాగులు, ఆట వస్తువులు, మంచినీటి సౌకర్యం, బాత్రూం ల సౌకర్యం, తోపాటు దేవాలయాల పునరుద్ధరణ, మసీదుల నిర్మాణం, పిర్ల కొట్టాల నిర్మాణం, వినాయక విగ్రహాల వితరణ, పేద ప్రజలు స్వర్గస్తులయితే వారికి ఆదరణ, చేస్తూ స్వచ్ఛందంగా ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేకుండా ప్రజల నడుమ ప్రజల కోసం పనిచేస్తున్నట్లు , ఆ దంపతులు తెలిపారు, సినీ పరిశ్రమలో కూడా అనేకమందికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు సంగీత దర్శకుడు అగస్త్య బోయినపల్లి తెలిపారు. నరసింహ స్వామి దేవాలయనీ కి కూడా ధనవంతు సహాయంగా అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు

# పంట అమ్మిన డబ్బు అడిగినందుకు రైతు పై దాడి

**రామసముద్రం,సెప్టెంబర్ 16,మన సాక్షి:**



కొత్తిమీర పంట అమ్మిన డబ్బులు అడిగినందుకు రైతుపై కొనుగోలు దారుడు దాడి చేసి గాయపరిచినట్లు బాధిత రైతు తెలిపారు.
పెద్దకురప్పల్లె గ్రామానికి చెందిన రైతు వెంకటరమణ కొత్తిమీర తోట సాగు చేసాడు. దిన్నిపల్లె కు చెందిన వ్యాపారస్తుడు నాగరాజు వెంకటరమణ దగ్గర కొత్తిమీర ఒక లక్ష 70 వేలకు తోటకొన్నాడు.ఆడ్వాన్సు గా 70వేలు ఇచ్చి మిగిలిన లక్ష తోట పెరికిన తర్వాత ఇస్తానని చెప్పాడు.అయితే తోట పెరికిన తర్వాత మిగిలిన డబ్బులు అడిగినందుకు వెంకట్రామనపై నాగరాజు దాడి చేసి గాయపరిచారు. ఈ విషయంపై వెంకటరమణ పోలీసులకు పిర్యాదు చేసారు. పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ పండుగ

**రామసముద్రం,సెప్టెంబర్ 16,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం లో ముస్లిం సోదరులు సోమవారం మిలాద్ ఉన్ నబీ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈసందర్భంగా మన్ ఫీర్ సయ్యద్ షాఖాధరీ మాట్లాడుతూ అనంత కరుణామయు డైన అల్లాహ్ సర్వమానవాలి శ్రేయస్సు శాంతిని నెలకొల్పడంకోసం ఆఖరి ప్రవక్త మహ్మద్ ను ఎన్నుకున్నట్లు అంతిమ (దైవగ్రంథం )పవిత్ర ఖురాన్ లో చెప్పబడిందని వారు పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త చూపిన అడుగు జాడల్లో ప్రతిముస్లింసోదరులు నడవాలని సూచించారు. మండల కేంద్రంలోని దిన్నిపల్లె సమీపంలో ఉన్న హాజ్రత్ మన్ ఫీర్ సయ్యద్ మస్తాన్ షా ఖాదీ దర్గా లో మహ్మద్ ప్రవక్త పవిత్ర జ్ఞాపికలకు గందోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మైసూర్ నుండి వచ్చిన పీఠధిపతి హాజ్రత్ మాన్ ఫీ సయ్యద్ బృహన్ షా ఖాధరీ మహ్మద్ ప్రవక్త యొక్క పవిత్ర జ్ఞాపికలకు ప్రత్యేక ఫాతెహా ను నిర్వహించారు, ఈకార్యక్రమంలో మన్ ఫీర్ సయ్యద్ గౌస్ షా ఖాదరీ, పీఠాధిపతి సోదరులు, కుటింబీకులు , పాల్గొన్నారు

# హంసవాహిని పాఠశాల లో మట్టి వినాయకుని నిమజ్జనం.

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 16 మనసాక్షి**



పట్టణంలోని శాతవాహన కాలనీ శ్రీ హంసవాహిని స్కూల్లో వరుసగా పదవసారి మట్టి వినాయకుని ప్రతిష్టించి పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ మెసేజ్ ను సమాజానికి అందించారు. ఈ క్రమంలో నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి సోమవారం సాయంత్రం కొండారెడ్డిపల్లి చెరువులో లంబోదరుడిని జలప్రవేశం చేయించారు. ఇంతకుముందు పాఠశాల ఆవరణలో మట్టి వినాయకుని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పురవీధుల గుండా శోభాయాత్రగా గణనాథున్ని ప్రత్యేక వాహనంపై ఊరేగించారు. విద్యార్థులు చక్కటి వేషాధారణతో కోలాటం, అడుగుల భజనలు చేస్తూ భక్తి పాటలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు సుజాత, తిరుపతి, శ్రీనివాస్, రేవతి, అఖిల, ఉషారాణి, సౌజన్య, అనిత, భారతి, ఉదయ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రూ:1.25 లక్షలు పలికిన గణేష్ లడ్డు..!

**- లడ్డూను దక్కించుకున్న కొత్తూరి సందీప్**

**సూర్యాపేట,సెప్టెంబర్ 16,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ శ్రీ వేదాంత భజన మందిరం వద్ద ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని లడ్డూను భానుపురి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లడ్డూ వేలంపాట కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కేంద్రం బొడ్రాయి బజార్ కు చెందిన కొత్తూరు సందీప్ లక్ష ఇరవై వేల రూపాయలకు లడ్డును సోమవారం వేలం పాటలో దక్కించుకున్నారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా, ఘనంగా నిర్వహించుకోవడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్ మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు ధరూరి రాఘవాచార్యులు భానుపురి ఉత్సవ సమితి అధ్యక్షుడు రంగరాజు రుక్మారావు, వివిధ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు భానుపురి ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

**మతం కన్నా మానవత్వం మిన్న**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ,సెప్టెంబర్ 16,మన సాక్షి:**



నల్గొండ జిల్లాలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి పిలుపునిచ్చారు. మతం కన్నా మానవత్వం ముఖ్యమని ఆయన అన్నారు. నల్గొండ జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని, గడచిన 30 సంవత్సరాలలో జిల్లాలో ఎలాంటి చిన్న సంఘటనలు సైతం చోటు చేసుకోలేదని తెలిపారు. గతంలో లాగే ఈ సంవత్సరం సైతం వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన గణేష్ ఉత్సవ కమిటీలకు, యువతకు పిలుపునిచ్చారు .వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ ఒకటవ వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణేష్ శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గణేష్ శోభాయాత్రను జిల్లా అంతట సంతోషంగా జరుపుకోవాలని, ఎలాంటి విఘ్నాలకు తావు లేకుండా నిమజ్జనం చేయాలని అన్నారు . ప్రతి ఒక్కరు మతం కన్నా మానవత్వంతో పనిచేయాలని, పేదలను ఆదుకోవడమే మన ఆశయం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందులో భాగంగా ఇదివరకే ఈద్గాను అభివృద్ధి చేశామని, భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేస్తామని, అలాగే ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సైతం అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నానని, ముఖ్యంగా 2000 కోట్ల రూపాయలతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణ పనులకు త్వరలోనే కేంద్ర మంత్రి గడ్కరితో శంకుస్థాపన చేయించనున్నామని, 450 కోట్ల రూపాయలతో నల్గొండ పట్టణంలో రోడ్లు, డ్రైన్ల వంటి పనులు జరుగుతున్నాయని ,పది లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 10 తాగు నీటి ట్యాంకులు, 15 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 5 తాగునీటి ట్యాంకులు స్లాబ్ దశకు చేరుకున్నాయని ,త్వరలోనే పనులు పూర్తయితాయని చెప్పారు. 2 సంవత్సరాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో పాటు, సిసి రోడ్లను పూర్తి చేస్తామన్నారు .పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకుగాను హౌసింగ్ బోర్డ్ కి చెందిన 50 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని ,మరో 25 ఎకరాలలో 80 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ పనులు త్వరలోనే ప్రారంభించనున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అందరినీ కలుపుకుని నిమజ్జనాన్ని శాంతియుతంగా జరపాలన్నారు. అంతేకాక జిల్లా వ్యాప్తంగా నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన ఉత్సవ కమిటీలకు అలాగే అధికారులు, యువతకు సూచించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ,అలాగే గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగే చోట ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందని, అక్కడ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు 600 మంది పోలీసులు ,అధికారులు, సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని, సీసీ కెమెరాలతో పాటు, డ్రోన్ కెమెరాలను సైతం వినియోగిస్తున్నామని, యువత ఎక్కడ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని, శాంతియుతంగా నిమజ్జనం జరిగేందుకు సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు విజయకుమార్ ,వక్త అప్పల ప్రసాద్, చింత సాంబమూర్తి, శాంతి కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఖలీమ్, ఆఫీస్, గోలీ మధుసూదన్ రెడ్డి, సంపత్, నాగం వర్షిత్ రెడ్డి తదితరులు మాట్లాడారు జిల్లాలో ప్రత్యేకించి నల్గొండ పట్టణంలో వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ , అడిషనల్ ఎస్పీ, డిఎస్పి, పోలీసు అధికారులు , ఆర్డీవో ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులను మంత్రి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, అబ్బగోని రమేష్ గౌడ్, డీఎస్పీ శివరాంరెడ్డి, ఆర్ డి ఓ రవి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాస్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.

# సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే...!

**చింతపల్లి,సెప్టెంబర్ 16,మన సాక్షి:**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే నని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల %శ్రీ% కేంద్రంలోని తెలంగాణ రైతాంగ తెలంగాణ పోరాట 76వ వార్షికోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్త వార్షికోత్సవా ల ను పురస్కరించుకొని సిపిఐ చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు, గడియ గౌరారం, వర్గాల, వింజమూర్,, తిరుమలాపురం, తదితర గ్రామాలలో అమర వీరుల స్థూపాల వద్దకు వెళ్లి విప్లవ గేయాలు ఆలపిస్తూ వారి స్తూపాల వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు స్థూపాలకు పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సాయుధ పోరాటంలో గ్రామ గ్రామాన మట్టి మనుషులు తిరుగుబాటు చేసి దొరల గడిలను కూల్చి వేయడం జరిగిందన్నారు. ఈ సాయుధ పోరాటంలో గుండ్రంపల్లి, బైరాన్ పల్లి, కడివెండి, గ్రామాలలో చారిత్రాత్మక మైన పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో అనేకమంది పోరాట యోధులు అమరులయ్యారన్నారు. వారి ఆశయ సాధనలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశలో ముందుకు తీసుకెళ్దాం అన్నారు. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పోరాటం కొనసాగించి అత్యధిక సీట్లను గెలుపొందాలన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రజల పక్షాన మనం పోరడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఊజ్జిని యాదగిరి రావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు పల్లె నరసింహ, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, సీనియర్ జిల్లా నాయకులుఉజ్జి ని యుగేందర్ రావు ఎ రామారావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమాల ఆంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, నాగరాజు, నరసింహ, మురళి, రాధాకృష్ణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టులు మొత్తం కూడా తప్పుల తడకలు

**అర్వపల్లి,సెప్టెంబర్ 16,మన సాక్షి:**



గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజల సందర్శన కొరకు ఏర్పాటు చేసిన ఓటర్ లిస్టులు మొత్తం కూడా తప్పుల తడుకలుగా ఉన్నాయని వాటిని వెంటనే సవరించాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ నాయకులు కరుణ కుమార్ రెంటాల, బీసీ యువజన సంఘం నాయకులు నిమ్మల హరికృష్ణ, మండల బిసి వెల్ఫేర్ నాయకులు బింగ్ శ్రీకాంత్ యాదవ్ అన్నారు. సోమవారం తమ గ్రామంలో ఉన్న పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. జాజిరెడ్డిగూడెం కార్యదర్శి కి అభ్యంతరాలను తెలియజేశామని అన్నారు. జాజిరెడ్డిగూడెంలోని 12వ వార్డులో ఉండవలసిన ఓటర్లు గ్రామం మొత్తం అన్ని వార్డుల్లో ఒక్కలు ఇద్దరు చొప్పున వేరు చేయబడ్డట్లు తెలిపారు. 12వ వార్డు పై సమగ్ర సర్వే నిర్వహించి ఆ వార్డులను ప్రజలందరూ ఒకే వార్డులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఓట్లు పెరిగితే వార్డులను పెంచాలని కోరారు, వార్డుల విభజన శాస్త్రీయ ప్రకారం జరగలేదని గతంలో అనేక మంది యువకులు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేనట్లు ఆరోపించారు.

**అర్వపల్లిలో వార్డుల విభజన అస్తవ్యస్తం:**

మండల కేంద్రమైన అర్వపల్లి లో వార్డుల విభజన పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నట్లు అర్వపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బింగి శ్రీకాంత్ యాదవ్ ఆరాధించారు. ఒకే ఇంట్లోని ఓటర్లు రెండు నుండి మూడు వార్డులకు విడిపోయినట్లు ఓటర్ లిస్టులో నమోదు జరిగిందని ఆరోపించారు. గ్రామంలోని ఓటర్ లిస్టుపై అవగాహన లేని వాళ్లు వార్డులు విభజనను నిర్వహించారని అన్నారు. గ్రామంలోని పెద్దమనుషులను, విచారించి కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఉండే విధంగా ఓటర్ లిస్టును సవరించాలని అధికారులకు తెలియజేశారు.

# వైభవంగా వినాయక నిమర్జనం

**రామసముద్రం,సెప్టెంబర్ 16, మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడిని సోమవారం కోలాహలంగా వినాయక స్వామి విగ్రహ ఊరేగింపు నిమార్జనం జరిగింది. స్థానిక కాలనీ వాసులు ఎంతో భక్తి శ్రద్ధలతో బొజ్జగణపయ్యకు విగ్రహానికి పూజాకార్యాక్రమాలు నిర్వహించి కాలనీ యువతి యువకులు అరచేతిలో కర్పూర హారతులు తీసి స్వామి వారిని ట్రాక్టర్ పై పెట్టి పురవీదుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. బొజ్జ గణపయ్య ముందు ఏ ఎస్ కాలనీ యువతీ యువకులు పలు రకాల వాయుధ్యాలతో, కోలాటా లు, డాన్సులతో రంగులు చల్లుకుంటూ ఊరేగింపుగా వెళ్లారు. ప్రత్యేక ఆకర్షణగా తమిళనాడు నుండి తెప్పించిన పటాకీ సెబ్దం లా వచ్చే మిషన్ తెప్పించారు. దానిలో రంగు రంగు కాగితాలు వేసి మిషన్ ఆన్ చేయగానే భారీ సెబ్దం తో పేలేది అది చూసి భక్తులు పరవశించి పోయారు. ప్రత్యేక ఆకర్షణగా తమిళనాడు నుండి కీలుబొమ్మలు, గారడి బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా అక్కట్టుకున్నాయి. అంబేద్కర్ సర్కిల్ నందు బాణాసంచాలు కాలుస్తూ జై గణేష్ మహారాజ్ కి జై వినాయక జై జై వినాయక అంటూ భక్తులు పరవశించి పోయారు. అనంతరం వినాయకుని నిమార్జనం ప్రశాంతంగా జరిగింది. ఎస్సై వెంకటసుబ్బయ్య పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో చెరువులో వినాయక నిమార్జనం కార్యక్రమం జరిగింది. ఏ ఎస్ కాలనీ వారిచే భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. అలాగే గాజులు నగరం లో కోలాహలంగా ఉట్లోత్సవం నిమార్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. యువతీ యువకులు రంగులు చల్లుకుంటూ పురవీదుల్లో స్వామిని ఊరేగింపుచేసి చెరువులో స్వామిని నిమర్జనం చేశారు. గాజులు నగరం వాసులుచే అన్నదానం నిర్వహించడం జరిగింది.

# గణనాధునికి వీడ్కోలు

నల్లగొండ, సెప్టెంబర్ 16, మన సాక్షి:





- భక్తుల కోలాహలం నడుమ సాగిన శోభయాత్ర
- ప్రశాంతంగా ముగిసిన గణపతి నిమజ్జనం
- శోభాయాత్ర అడుగడుగున పోలీసుల నిఘా

తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జన శోభయాత్ర సోమవారం జిల్లా కేంద్రంలో భక్తులు కనుల పండుగగా నిర్వహించి గణనాథులను నిమజ్జనం చేశారు. పట్టణంలోని పాతబస్తీ హనుమాన్ నగర్ లో మొదటి వినాయకునికి మంత్రి కోమటిరెడ్డి. వెంకటరెడ్డి .కలెక్టర్ నారాయణ రెడ్డి .ఎస్పీ చంద్రకుమార్ పవర్.లు పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించగా పట్టణంలోని వివిధ కూడళ్ళలో, కాలనీలలో, అపార్ట్మెంట్లలో నెలకొల్పిన గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించి తొమ్మిది ఫీట్ల లోపు విగ్రహాలను వల్లభరావు చెరువులో ఆ పైన ఉన్న గణపతులను 14వ మైలురాయి వద్ద నాగార్జునసాగర్ కాలువలో నిమజ్జనం చేశారు. సోమవారం ఉదయం నుండే గణేష్ శోభాయాత్రకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని అడుగున నిగాబెట్టారు . పట్టణంలోని గణనాథులన్ని, గడియారం సెంటర్ చేరుకొని అక్కడ ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ ప్రజలను కనువిందు చేశారు. శ్రీనగర్ కాలనీ లోని విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి కన్నుల పండుగగా శోభాయాత్ర తో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విగ్రహదాత వింజమూరి లక్ష్మణ్, కొప్పు శ్రీకాంత్ గౌడ్, గణేష్, దుర్గారెడ్డి, కిరణ్, అల్లూరి సాయినాథ్, మిట్ట మోహన్, బన్నీ, బట్టు, నాగేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని బోయవాడలో ఉన్న స్వర్ణ ప్యాలెస్ లో ఉన్న గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా శోభాయాత్రతో నిమజ్జనం చేశారు .కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, కోశాధికారి జగదీష్, సభ్యులు గట్టుపల్లి అశోక్ రెడ్డి ,కిరణ్ రెడ్డి, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే సాయి రాఘవ రెసిడెన్సి అపార్ట్మెంట్లో గణనాధుని ఘనంగా పూజించి అంగరంగ వైభవంగా శోభాయాత్రతో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సామా శేఖర్ రెడ్డి, కార్యదర్శి ఉమా శంకర్, అలుగుబిల్లి పాపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కోటయ్య, వెంకటేశ్వర్లు , వెంకటాచారి, నరసింహారెడ్డి ,పున్న శివప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రకాశం బజార్ జాకీర్ హుస్సేన్ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్ర ద్వారా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అంజనేయులు , కార్యదర్శి నవీన్ కుమార్ ,ఠాగూర్, జయప్రకాష్ ,బిక్షం ,పల్లె చంద్రయ్య , శివకుమార్, వాసు ,సాయి ,శివ మణికంఠ ,తదితరులు పాల్గొన్నారు శోభాయాత్ర పొడువున వివిధ స్వచ్ఛంద సంస్థలు వివిధ యువజన సంఘాల చెందిన వారు పులిహోర మంచినీరు భోజనం అందజేశారు అలాగే మున్సిపాలిటీ రెవెన్యూ పోలీస్ ఇరిగేషన్ శాఖల ఉద్యోగులు సిబ్బంది సమన్వయంతో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గణపయ్యకు ఘనంగా వీడ్కోలు




వేములపల్లి సెప్టెంబర్ 16 మన సాక్షి

- వేములపల్లి లో అంబరాన్నంటిన నిమజ్జన వేడుకలు
- కన్నుల పండువగా శోభాయాత్ర
- అడుగడుగునా భక్తుల నీరాజనం
- దారి పొడవునా నృత్యాల హొరు

10 రోజులు ఘనమైన పూజలందుకున్న గణపయ్యకు సోమవారం భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. రంగు రంగుల కాగి తాలు, పూలు, విద్యుద్దీపాలతో అలంకరించిన వాహనాల్లో వినాయక విగ్రహా లను ఉంచి కన్నుల పండువగా శోభయాత్ర నిర్వహించారు. దారి పొడవునా భజనలు, బ్యాండు చప్పుళ్లు, డిజె సౌండ్ తో నృత్యాల హొరుతో వైభవంగా సాగిన వినాయక నిమజ్జనంలో అడుగడుగునా గణపయ్యకు భక్తులు నీరాజనం పలికారు. జై గణపతి%ూ%జై జై గణపతి.., గణపతి బొప్ప మోరియా ఆదాలడ్డూ కాలియా అం టూ భక్తులు, యువతీయువకుల నినాదాలు మిన్నంటగా తీన్మార్ డ్యాన్సు లు, ప్రత్యేక డోల్, బ్యాండ్, డప్పుల చప్పుడ్లతో పాటు అతివల కోలాటం, చిన్నారుల కేరింతల నడుమ విఘ్నేశుడిని సాగర్ ఎడమ కాలువలో నిమజ్జనం చేసి 'పోయిరా గణపయ్యా పోయిరా' అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

అడవిదేవులపల్లి సెప్టెంబర్ 16 మన సాక్షి:



సీఎం సహాయ నిధి పేదలకు వరం అని మండల నాయకులు బండి నాగేశ్వరరావు అన్నారు.మండల కేంద్రంలోని అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ళ సాయి లక్ష్మికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన 15 వేలు సీఎం సహాయనిధి చెక్కును సోమవారం మండల నాయకుడు బండి నాగేశ్వరావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద వర్గాలకు సీఎం సహాయం సంజీవినిలాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు గొడుగు హనుమయ్య,కాంగ్రెస్ నాయకులు అన్నెబోయిన మల్లికార్జున్,మట్టా సైదయ్య,శీలం వీరాంజనేయులు,ఇండ్ల నాగయ్య, సాయం సతీష్,మద్రి హనుమంతు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరుల పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నిమజ్జన ఊరేగింపు

కోదాడ,సెప్టెంబర్ 16, మన సాక్షి :



గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతిరోజు పూజలతో ప్రసాదాలతో ఘనంగా జరుపుకున్నామని భవాని నగర్ బాయ్స్ ఉత్సవ కమిటీ వారు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడియాల భారత రెడ్డి వీధిలో భవాని నగర్ బాయ్స్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను గత తొమ్మిది రోజులు ఘనంగా జరుపుకున్నామని తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అన్నదాన కార్యక్రమానికి దాత కృష్ణారెడ్డి సహకరించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.మా ఉత్సవ కమిటీకి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం పట్టణ వీధులలో గణేష్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, పెద్దలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్ల పొడిగింపు

కోదాడ సెప్టెంబర్ 16,మన సాక్షి :



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడెమి కో ఆర్డినేటర్ అనంతుల సతీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానివేసినవారు పదవ తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చని, పది పాసైన వారు ఇంటర్ ఒక్క సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం వున్నదని చెప్పారు. ఈ అవకాశం మళ్ళీ రాదని వెంటనే అడ్మిషన్ తీసుకోవాలని వారు కోరారు.ఇంటర్ లో గ్రూప్స్ ఎంపీసీ , బైపిసి,సైన్స్, ఆర్ట్స్ ఇంగ్లీషు,తెలుగు మీడియం లలో అడ్మిషన్లు పొందవచ్చును పదవ తరగతికి రాయడం చదవడం వచ్చి పద్నాలుగు సంవత్సరాలు నిండిన వారు పదవ తరగతి పూర్తి చేసుకునే అవకాశం కలదు అని అన్నారు సైన్స్ అండ్ ఆర్ట్స్ ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం లలో అడ్మిషన్లు పొందవచ్చును అడ్మిషన్లు కి మరిన్ని వివరాలు కి లక్ష్య డిస్టెన్స్ అకాడెమి బ్రిలియంట్ స్కూల్ ప్రక్కన నాయనగర్ కోదాడ సంప్రదించాల్సిన నంబర్స్ 9542107771 , 7981528312 ను కోరారు.

## మైహోంలో స్వచ్ఛత హే సేవా

మేళ్లచెరువు,సెప్టెంబర్16,మన సాక్షి:



మేళ్లచెరువు మండల కేంద్రంలోని మై హోం పరిశ్రమలో సోమవారం స్వచ్ఛత హే సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రధాని నరేంద్ర మోదీ పిలుపులో భాగంగా ఎక్ పేడ్ మాకి నాం ( మొక్కలు నాటుట వాటిని పరిరక్షించుట ) కార్యక్రమాన్ని మేళ్లచెరువు సున్నపు రాయి గనుల యందు ప్లాంట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు పాల్గొని మొక్కలు నాటారు.మొక్కలు నాటి వాటిని పరిరక్షించుట ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ సమతుల్యత పాటించకపోవడంతో నేడు అనేక రకాలైన ప్రకృతి వైపరీత్యాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.కార్యక్రమంలో మైన్స్ జిఎం శ్రీనివాసరావు, అప్పలరాజు సూర్యనారాయణరాజు ,నాగేశ్వరావు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైభవంగా మహా గణపతి నిమజ్జనం

రామసముద్రం సెప్టెంబర్ 16,మన సాక్షి:




మండల కేంద్రంలోని గాజులనగరంలో ఆదివారం కనులపండవుగా ఉట్లోత్సవం మరియు వినాయక నిమార్జనం జరిగింది. మేళతాళాల నడుమ పురవీదుల్లో ఊరేగింపు వైభవం గా జరిగింది. అనంతరం యువతి యువకులు రంగులు చల్లుకుని కొలా హాలంగా ఉట్టి కొట్టె కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీ వాసులు పెద్దలు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై వెంకటసుబ్బయ్య పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. సాయంత్రం చెరువులో స్వామి వారిని నిమార్జనం చేశారు.

## విషం తాగి వివాహిత ఆత్మహత్యాయత్నం

రామసముద్రం,సెప్టెంబర్ 16,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం కుదురుచీమనపల్లె గ్రామానికి ఆయేషా పురుగులు మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడింది వెంటనే కుటింబీకులు ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఆటో నడపగా వచ్చే డబ్బంతా మద్యానికే ఖర్చు పెడుతున్నాడని ఓ వివాహిత విషంతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రామసముద్రం మండలం కుదురుచీమనపల్లె గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ జబ్బార్, పగలంతా ఆటో నడిపి వచ్చేడబ్బు సాయంత్రం మద్యానికే ఖర్చుపెట్టేవాడు. ఈ విషయమై అయేషా సోమవారం భర్తను నిలదీసి గొడవపడింది. భర్త భార్యను కొట్టడంతో ఆమె మనస్తాపం చెంది, ఇంట్లోని విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిగా మెరిగైన వైద్యం కోసం మదనపల్లెకు తరలించారు.

## ఘనంగా వినాయక నిమజ్జనాలు

పెన్ పహాడ్,సెప్టెంబర్ 16,మన సాక్షి:



మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా వినాయక నిమజ్జనాలు చేశారు. గ్రామ ప్రజలందరూ కోలాట బృందంతో, ఆటపాటలతో, భజనలతో వినాయకుని ఊరురా తిప్పుతూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల మల్కాపురం మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గణేష్ విగ్రహం వద్ద సోమవారం పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని, ఆయురారోగ్యాలు సకల సంపదలు సిద్ధించాలని, గణనాధుని అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి సకల శుభాలు కలగాలని విజయాలు సిద్ధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి ,సైదిరెడ్డి ,గుండు అంజయ్య, లింగారెడ్డి, మామిడి సైదులు, జానకి రాములు, సుధాకర్ రెడ్డి, వెంకన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంత్ పూరి తండాలో అన్నప్రసాద వితరణ

చింతపల్లి,సెప్టెంబర్ 16,మన సాక్షి:



చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపూర్ తండాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని. కేతావత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తుల నడుము అదే గ్రామానికి చెందిన కేతావత్ శ్రీను నాయక్ 71 వేల 116 రూపాయలకు పెద్దలడ్డును పాట ద్వారా కైవసం చేసుకున్నారు. అదేవిధంగా చిన్న లడ్డును సభావాట్ వినోద్ 19వేల రూపాయలకు దక్కించుకోగా కలశం చెంబు బాణావతి శ్రీధర్ నాంపల్లి మండలం లింగోటం గ్రామ సమీపంలో తండాకు చెంద మానవ శ్రీధర్ నాయక్25వేల రూపాయలకు పాట పడి దక్కుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిసి జటావత్ హరినాయక్, కురుమేడు మాజీ ఎంపీటీసీ పొగాకు శ్రీశైలం, మాజీ సర్పంచ్ కురుమేటి బజార్, గౌని జంగయ్య గౌడ్, బిజెపి నాయకులు గాదరి జంగయ్య, కేతావత్ శ్రీను నాయక్, కేతావత్ కిషన్ నాయక్, గ్రామ పెద్దలు, అనంతుల జంగయ్య గౌడ్, అనంతుల మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సీతా,రామ ఆంజనేయస్వామి విగ్రహాలకు కిరీటాలు బహుకరణ

అర్వపల్లి,సెప్టెంబర్ 16,మన సాక్షి:





దేవాలయంలోని దేవతా విగ్రహాలకు పంచలహా కిరీటాలను బహుకరించారు.సోమవారం మండల పరిధిలోని కోడూరు గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ ఆంజనేయస్వామి ముగ్గురికి పంచలోహ విగ్రహాలను హైదరాబాద్ కేంద్రంలో తయారు చేయించి భక్తుల సమక్షంలో దేవతామూర్తులకు బహుకరించారు. దాత, దేవాలయ ధర్మకర్త చైర్మన్ చంచల సోమనాదం, నాగలక్ష్మి ఈ పంచ లోహ కిరీటాలను గ్రామం ప్రారంభం నుండి భజనలు కోలాటాలతో భక్తులు పాటలు పాడుతూ భగవంతునికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చింతల సోమనాథం, నాగలక్ష్మి, రుకునయ్య లక్ష్మమ్మ, దంపతులపాటు, లింగాల సోమయ్య, గుండెపురి సోమనారాయణ, బిక్షం అమ్మ, ఉప్పలయ, రాములు ముదిరాజ్, మంగయ్య, భజన బృందాలు, కోలాట బృందాలు పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ శోభాయాత్ర














## కెపిహెచ్బి కాలనీలో మండపాల వద్ద అన్నప్రసాద

**కూకట్ పల్లి,సెప్టెంబర్16(మన సాక్షి ):**



కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ డివిజన్లో వివిధ వినాయక మండపాలలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయా ప్రాంతాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాలు) మహిళా నాయకురాలు రేష్మ ,ఫణీంద్ర ,శ్రీధర్ చారి,రాజు ముదిరాజ్,రామకృష్ణ రెడ్డి,గిరి నాయుడు గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కాళికా మాత దేవాలయం ప్రారంభోత్సవం

**కంగ్టి, సెప్టెంబర్ 16, మన సాక్షి :-**



కంగ్టి మండల రాజారామ్ తాండ పరదిలోని సాధు తాండలో శనివారం నుంచి సోమవారం వరకు పురోహితులతో మూడు రోజులుగా విగ్రహా ప్రతిష్టపానకు పూజలు నిర్వహించారు. ఈ మందిరాన్ని విజయ్ మహారాజ్ నిర్మించిన శ్రీ మహంకాళి,అమ్మవారి గుడిని, ప్రారంభించి సోమవారం శిఖరము ఎక్కించారు. ఈ ప్రారంభోస్తవమ్లొ బంజారా పిటాది పతి, శీస్సులు శేఖర్ మహారాజ్, ఆల్ ఇండియా సాధు ప్రతినిధి సంగ్రామ్ మహారాజ్, ఝూప మహారాజ్,లు సరిచంద్ మహారాజ్ లు పాల్గొని విగ్రహం, శిఖరము ప్రతిష్టపన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడచు కోవాలని,తల్లి దండ్రులను పూజించాలని,అందరు ఐక్య మత్యంతో ఉండాలని, ఒకరికి ఒకరు గౌరవించాలని, సూచించారు. దైవ మార్గంలో నడవడిక వలన అందరు సంతోషంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు పిల్లలకు విద్యాను నేర్పించాలని, ఉన్నత చదవును చదువుకొవాలని సూచించారు. అలాగే బంజారా కాశీ ఐనా పొరదేవికి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ,ఈ నెల 26వ తేదీన నంగరా భవన్ ప్రారంభో త్సవానికి పొర దేవికి వస్తున్నారాని,ఇక్కడి బంజారా సహోదరులు రావాలని కోరారు. అదేవిదంగా, కొండాపూర్ హనుమాన్ మందిర్ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు సనాతన ధర్మమ్ లో నడవాలని మధ్య పానంకు దూరంగా ఉండాలాలి, జీవహింస చేయకూడదని, ఒక్కరికి ఒక్కరు గౌరవించాలని, దివాను సారం పొందాలని భక్తులకు ఉపదేశన్నిచ్చారు. తదనంతరం అన్నప్రసాదం స్వికరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామల భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమర్జనం చేసుకోవాలి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 16, మన సాక్షి:**



పట్టణంలోని సంతోష్ నగర్ గణేష్ ఉత్సవాల్లో 25వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 80,116 రూపాయలకు వినాయక లడ్డు వేలం పాటలో కైవసం చేసుకున్న ఉట్కూరి రాంరెడ్డి దంపతులను సత్కరించారు. అనంతరం కమిటీ సభ్యులు అందరూ కలిసి జానకి రామ్ రెడ్డిని శాలువతో సత్కరించారు. వార్డుల్లో వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యులను కలిసి నిమజ్జన విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి తెలియజేశారు. కాలనీవాసులు అందరూ వినాయకుని మండపం దగ్గర సెల్ఫీలు దిగుతూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, బోనాల సైదిరెడ్డి,రావు శేఖర్ రెడ్డి,రాంరెడ్డి,నాగరాజు, వెంకటరెడ్డి, కొండల్,రాహుల్, మధు, వినయ్, అనిల్, అలుగుబెల్లి వెంకట్,వెంకట్ రెడ్డి,బెతు సురేందర్,పవన్, శ్రీరాములు,శ్రవణ్,హరి ప్రసాద్, అంజయ్య,సుదర్శన్, రవీందర్ రెడ్డి,కోల్లశీను,కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ లడ్డూను రూ. 2 లక్షల 20 వేలకు కైవసం

**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 16: మన సాక్షి**



శంకర్‌పల్లి మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూను వేలం పాటలో మాజీ ఉపసర్పంచ్ ధరణి ఐలయ్య మొదటి లడ్డు రూ. 2 లక్షల 20 వేలకు, రెండవ లడ్డు రూ. లక్ష 71 వేలకు కైవసం చేసుకున్నారు. మాజీ ఉపసర్పంచ్ ను చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, రెండు లడ్డూలను అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ మాట్లాడుతూ లడ్డు వేలంలో పాలు పంచుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. దైవచింతలతోనే ఆధ్యాత్మిక చింతన ఏర్పడుతుందని ధరణి ఐలయ్య తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చాన్ పాషా, రామరాజు రెడ్డి, భాగ్యమ్మ, నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్, మాణిక్యం, మొగులయ్య, మహేందర్, మధుకుమార్, రాఘవేందర్, కృష్ణ పాల్గొన్నారు.

## నిమజ్జనోత్సవ వేడుకలను ఘనంగా

**ధర్మారం సెప్టెంబర్ 16. మన సాక్షి**



ధర్మారం మండల గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిమజ్జనోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో అలంకరణ చేసి, భారీ వేదికను ఏర్పాటు చేసి వివిధ గ్రామాల నుండి వచ్చే గణనాథులకి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఇసంపల్లి వెంకన్న,అయోధ్య రవి, నాగుల మల్యాల సత్యం, దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ వినాయక పండగ ప్రాముఖ్యత, హిందూ ధర్మ విశిష్ఠత, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని వివరించారు. రాబోయే రోజుల్లో హిందువులు సంఘటితంగా ఉండి హిందూ ధర్మ పటిష్ఠతకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు ఈరవేని రాజ్ కుమార్, కార్యనిర్వహక అధ్యక్షులు ఇప్పలపల్లి సురేందర్, బొమ్మగాని సతీష్ కుమార్, కార్యదర్శి జుంజుపల్లి దిలీప్, విట్ట రవి, మేడవేని శ్రీనివాస్, దాడి ఐలయ్య, తమ్మడవేని రాజేష్, రేగుల శ్రీనివాస్, సంధనవేని లక్ష్మణ్ , అరకుటి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రులు భక్తి, సాంప్రదాయం, సమైక్యత

**మేడిపల్లి, సెప్టెంబర్16 మన సాక్షి -**



వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పీర్జాదిగూడలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి సందర్శించారు.

ఈ సందర్శనలో, భక్తులతో కలిసి ఆయన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి ప్రియా కాలనీ లో ఉదయ్ రాజ్ గౌడ్ నిర్వహించిన అన్నప్రాసద కార్యక్రమం లో పాల్గొన్నారు.

అనంతరం వివిధ కాలనీలలో నిర్వాహకులు నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించి, వారి మధ్య సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రులు భక్తి, సాంప్రదాయం, సమైక్యతకు ప్రతీకలని అన్నారు. ప్రజలంతా కలిసి ఒకటిగా ఉండాలని, సమాజం అభివృద్ధి పథంలో నడవాలనేదే ఈ ఉత్సవాల ఉద్దేశమని చెప్పారు. పీర్జాదిగూడలో జరుగుతున్న ఈ కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, స్థానికులకు అన్ని విధాలా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వినాయక మండపాల్లో ఉన్న స్వచ్ఛత, భక్తి శ్రద్ధలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ ఎస్ కే దుర్గ, 3 డివిజన్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, 11వ డివిజన్ ఇంచార్జ్ రంజిత్ రెడ్డి,12 వ డివిజన్ ఇంచార్జి నాదం గౌడ్, 26వ డివిజన్ ఇంచార్జ్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి,అమర్నాథ్,జలగం శరత్ గౌడ్, అంజమ్మ,శారదా గౌడ్,నందిత గౌడ్ మరియు స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను మరింత వైభవంగా జరిపారు.

## గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### జిల్లా వ్యాప్తంగా 580 మంది పోలీసు అధికారులు,

**జగిత్యాల ,సెప్టెంబర్16, మన సాక్షి**




జగిత్యాల పట్టణంలో సోమవారం స్థానిక బి ఎల్ ఎన్ గార్డెన్లో పోలీస్ అధికారులకు, సిబ్బందికి గణేష్ నిమజ్జనానికి సంబంధించిన భద్రతపరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి బ్రీఫింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జనం ఉత్సవం సందర్భంగా ప్రజలు ఎక్కువగా రావడం జరుగుతుందని వారితో మర్యాదగా ప్రవర్తిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. నిమజ్జనోత్సవానికి భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా 580 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందిచే పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ప్రశాంత నిమజ్జనానికి ప్రజలు సహకరించాలని కోరారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బందోబస్తు కేటాయించిన ప్రాంతం పై పూర్తి అవగాహన చేయవలసినటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. డ్యూటీ ప్రదేశం నుంచి ఎవరు ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్ళకూడదు అని డ్యూటీ పరంగా లేదా ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు.

ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పీలు రఘు చందర్ రవీంద్ర కుమార్ రంగారెడ్డి, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, రామ్ నర్సింహారెడ్డి, రవి, కృష్ణారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత

**జగిత్యాల,సెప్టెంబర్16,(మన సాక్షి)**



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామం లక్ష్మీ తండా కు చెందిన గుగ్లవత్ పాండు గత మూడు రోజుల క్రితం గ్రామ శివారులోని తాగునీటి భావి వద్ద గల కరెంట్ మోటర్ స్టార్ట్ చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలు పాలై జగిత్యాల లోని ఆస్పత్రిలో జాయిన్ అయి చికిత్స పొందుతున్నాడు. అతడు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో లక్ష్మీ తండా వాసులు రూ. 20,000- జమచేసి సోమవారం గుగ్లవత్ పాండు వారి కుటుంబ సభ్యులకు అట్టి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లక్ష్మీ తండ వాసులైన భూమ్‌లాల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు



**మంగపేట సెప్టెంబర్ 16, మన సాక్షి**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంగపేట మండల కమలాపురంలోని అంబేద్కర్ కాలనీలో గణేష్ మండపం వద్ద సోమవారం రోజున ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. యాసం చంద్రయ్య, లాలమ్మ, యాసం హరీష్, కళ్యాణి, గుగ్గిళ్ళ నరసింహారావు, సంధ్య, శ్రీహరి భాగ్య దంపతులు కమలాపురం రామాలయం అయ్యగారు వంశి శర్మ, వినాయకునికి ప్రత్యేక పూజాలు నిర్వహించడం జరిగింది అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గుగ్గిళ్ళ వంశీ, గాజర్ల అశోక్, వంకాయల రాము, యాసం రాకేష్, నాగరాజు, గాజర్ల రాజు, శ్రీను, తేజ, సందీప్, సంతోష్.

## వరి పంటలో రైతులు నిరసన



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 మన సాక్షి:**

సాగు నీటి ని వెంటనే అందించకుంటే వరి పంట ను వదులుకోవాల్సిందేనని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామంలో సోమవారం ఎండిన, నెర్రలు చాచిన వరి పొలాల వద్ద పాలేరు పాత కాలువ ఆయకట్టు రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు....వేలాది రూపాయలు వెచ్చించి వరి పంటలు సాగు చేశామని, తీరా బిర్రు పొట్ట దశలో నీరు అందకపోవటంతో రైతులు క న్నీటి పర్యంతమైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులలో నీటిని అందించకుంటే పాలేరు పాత కాలువ 18.19 తూము పరిధిలో దాదాపు రూ. 4 కోట్ల విలువైన పంట నేలపాలవుతుందని రైతులువాపోతున్నారు. ఒక పక్క వర్షం, వరదల వలన నష్టపోయిన రైతులకు మూలిగే నక్క పై తాటికాయ పడినట్లుగా రైతుల పరిస్థితి ఉందని అన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే సాగు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరహారదీక్ష, పాలేరు రిజర్వాయర్ ల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు బొనగిరి కిరణ్, యలమద్ది లెనిన్, వడ్లమూడి గురవయ్య, వడ్లమూడి వీరస్వామి, ప్రసాద్, బొనగిరి కిరణ్, పొలంపల్లి వీరబాబు, దమ్మాలపాటి వీరేష్తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి సాయిబాబా ఆలయంలోని గణనాథుడు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 16 మనసాక్షి**



మల్కాజిగిరి ఆనంద్ బాగ్ సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలోని సాయిబాబా ఆలయము నందు వినాయక నవరాత్రి సందర్భంగా వినాయకుడిక స్వామివారికి 9 రోజులుగా అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం స్వామివారు ఘనంగా నిమజ్జనానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలోభక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో, మేళతాళాలతో స్వామిని నిమజ్జనం చేశారు.

ఈ కార్యక్రమంలో సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటి చైర్మన్ సుభాష్, ఉప ప్రధాన అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి సమ్మా రావు, ట్రెజరీ రామకృష్ణ, ఆర్ఎస్ మూర్తి, మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగమురళి, ఆలయ పూజారి సత్య పండిట్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# తడ్కల్ లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**కంగ్టి, సెప్టెంబర్ 16, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో జుమా మసీదు ఆదివారం రాత్రి జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు... మొహమ్మద్ ప్రవక్త జన్మదిన మిలాద్ ఉన్ నబీ గా జరుపుకుంటారని ఇమామ్ నయ్యర్ అజం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనంత కరుణామయుడైన అల్లాహ్ సర్వమానవాళి శ్రేయస్సు శాంతిని నెలకొల్పడం కోసం ఆఖరి ప్రవక్త మొహమ్మద్ను ఎన్నుకున్నట్లు అంతిమ (దైవ గ్రంథం) పవిత్ర ఖురాన్ లో చెప్పబడిందని పేర్కొన్నారు. మొహమ్మద్ ప్రవక్త చూపిన అడుగు జాడల్లో ప్రతి ముస్లిం సోదరులు నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ హమీద్,జలిల్ రుస్తుం, శంషుద్దీన్, టీచర్ చాంద్ సాబ్, రహీం టీచర్, అలీం సబ్, బాబు సాబ్, మహమూద్, భగవాన్ సమీర్, సయ్యద్, భగవాన్ పాషా, భగవాన్ రఫిక్ , మైనార్టీ సొదలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 16, మన సాక్షి:**



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గణితం ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కొర్ర కృష్ణ కాంత్ నాయక్ ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయడిగా అవార్డు అందుకున్నారు. సోమవారం హౌసింగ్ బోర్డ్, విద్యానగర్ వార్డులలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వారి విశిష్ట సేవలకు గుర్తింపుకు ఫలితంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన కృష్ణ కాంత్ నాయక్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన రవీందర్ రెడ్డి, శంకరి శ్రీనివాస్ లను శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ రవి నాయక్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు జవహర్ లాల్ , ప్రధాన కార్యదర్శి గుజ్జరి వెంకన్న, బాణావత్ సైదులు నాయక్, దీరావత్ శ్రీనివాస్ నాయక్, సక్రు నాయక్, భీమ్లా నాయక్,గంటా శ్రావణ్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సక్రాం నాయక్ మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

# ప్రత్యేక పూజలో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి, సెప్టెంబర్16 (మన సాక్షి):-**

వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ కాలనీ వాసులు ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సీసా వెంకటేష్ గౌడ్, గుర్రాల వెంకటేష్, భూక్య సుమన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయనికి సహకరించండి

**దామరచర్ల సెప్టెంబర్ 16, మన సాక్షి :**

దామరచర్ల మండల పరిధిలోని వాడపల్లి గ్రామానికి మంగళవారం ఉదయం 09:00గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు 11కె వి లైన్ కింద ఉన్నటువంటి చెట్లను తీసి వేస్తూ ఉండడం కారణంగా 11కె వి వాడపల్లి ఫీడర్ పరిధిలోని అన్ని గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపి వేయబడుతుందని ఇట్టి అంతరాయమునకు విద్యుత్ గృహ,వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులు మరియు రైతులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించగలరని దామరచర్ల ఏ ఈ అబ్దుల్లా హబీబ్ తెలిపారు.

# రైతులు, యువత సంక్షేమమే లక్ష్యంగా హామీలు
## కాశ్మీర్‌లో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

శ్రీనగర్: జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రమిస్తోంది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో కలిసి ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్.. ఓటర్లను ఆకట్టు కొనేందుకు పలు హామీలతో మ్యానిఫెస్టోను విడుదల చేసింది. శ్రీనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి పవన్ ఖేడా, పీసీసీ అధ్యక్షుడు తారిక్ హమీద్ కర్రా మేనిఫెస్టోను విడుదల చేశారు. రైతులు, యువత సంక్షేమమే లక్ష్యంగా పలు హామీలు ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే.. అన్ని పంటలకు బీమా కల్పించడంతో పాటు కిలో యాపిల్‌కు కనీస మద్దతు ధర రూ.72 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. భూమిలేని, కౌలుదారులకు ఏడాదికి అదనంగా 4వేలు ఆర్థిక సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని సాగుచేసుకుంటున్న భూమిలేని రైతులకు 99ఏళ్ల లీజును కూడా ఏర్పాటు చేస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం. అర్హులైనవారికి నెలకు రూ.3500 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తాం. రైతులకు 100 శాతం సాగునీరందేలా అన్ని జిల్లా స్థాయి నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.2,500 కోట్ల నిధిని ఏర్పాటు చేస్తాం‘ అని హామీ ఇచ్చారు.




# ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహణ

## వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తింపు అందుకున్న పవన్

**అమరావతి:** ఏపీలో ఆగస్టు 23న రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహించారు. దీన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. ఈ మేరకు రికార్డు ధ్రువపత్రాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అందజేశారు. పంచాయతీరాజ్ మంత్రిగా పవన్ బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ప్రపంచ రికార్డు నమోదైంది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. స్వపరిపాలన ఆకాంక్ష ప్రయాణంలో కొత్త మైలురాయి ఆనందంగా ఉందని అన్నారు. ఇందులో భాగస్వాములైన అధికారులు, స్థానిక సంస్థలు, ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. గ్రామసభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ వ్యాప్తంగా ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏపీ ప్రభుత్వం నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద ఎత్తున గ్రామ సభలను నిర్వహించడాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్‌ను సోమవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందజేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలియజేశాడు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రపంచ రికార్డు వరించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

## దిగ్గజ తెలుగు నేతకు ఇచ్చే మర్యాద ఇదేనా ?

రాజకీయాలు పూర్తి స్వార్థంగా మారిపోయిన రోజులివి. వ్యక్తులకు, వారి త్యాగాలకు గుర్తింపు లేని రోజులివి. రాజకీయ పార్టీలు కూడా ఇతర పార్టీల నేతల గొప్పతనాన్ని గుర్తించని కాలమిది. మహామహుల విషయంలో మనం ఎందుకంత నిర్లక్ష్యంగా ఉంటున్నామో అర్థం కావడం లేదు. ఇలాంటి రాజకీయ పార్టీల నేతలను చూస్తేనే...అసహ్యం వేస్తోంది. తోటి మనుషులకు కనీసం మర్యాద ఇవ్వని కాలంలో ఉన్నాం. తాజాగా కమ్యూనిస్ట్ దిగ్గజ నేత సీతారాం ఏచూరి చనిపోతే ఇలాంటి పరిస్థితినే చూశాం. ఇతర రాష్ట్రాల్లో ఇలా జరిగివుంటే మనకు పెద్దగా ఇబ్బంది లేదా, పట్టింపు అవసరం లేదు. కానీ తెలుగు ముద్దుబిడ్డ, కమ్మూనిస్ట్ యోధుడు సీతారాం ఏచూరి మరణిస్తే తెలుగువారంతా వచ్చి..కన్నీరు కారుస్తారని అనుకున్నాం. ఓ జాతీయ పార్టీకి అగ్రనేతగా ఎదిగిన మన నేతను మనమే విస్మరించామా అన్న బాధ కలుగుతోంది. కేవలం సంతాప ప్రకటనలు విడుదల చేసిన నేతలు చేతులు ముడుచుకుని కూర్చున్నారు. కనీసం ఢిల్లీ వెళ్లి నివాళి అర్పించా లన్న పట్టింపు ఏలకుండా పోయింది. లేదా ఏచూరి భౌతిక కాయం హైదరాబాద్ లేదా విజయవాడకు తెప్పించి ఘనంగా నివాళి అర్పించి ఉన్నా మన గౌరవం ఇనుమడించేది. కానీ అలాకూడా జరగలేదు. యూపిలో ములాయం సింగ్ మరణిస్తే లక్నోదాకా వెళ్లి నివాళులు అర్పించిన నేతలు సీతారాం ఏచూరి విషయంలో మాత్రం తీరని ద్రోహం చేశారనే చెప్పాలి. రాజకీయాలు వేరు. పార్టీలు వేరు. సిద్దాంతాలు వేరు. పోరాటాలు వేరు. కానీ మనావత్వం అన్నది ఒకటి ఉందని గుర్తించడం లేదు. మనిషిగా ఏచూరి మహోన్నతుడు. అహరహం దేశం కోసం తపించిన వ్యక్తి. తన జీవితాంతం ఈ దేశం కోసం పరితపించిన మహానుభావుడు. వైద్య విద్యా బోధన కోసం తన దేహాన్ని దానం చేసి మరణానంతరం కూడా ప్రజా సేవలో పరితపించిన చిరస్మరణీయ స్పూర్తిదాయక నేతగా ఏచూరి నిలిచారని అని కొనియాడారు. నిజానికి దేశంలోనే గొప్ప నాయకుడిగా ఎదిగిన ఏచూరి. ఏచూరి మరణం ఒక రాజకీయ రంగానికే కాకుండా దేశ మేధో రంగానికే తీరని లోటు. ఆయన 72 ఏళ్లకే కాలధర్మం చెందడం వల్ల దేశంలోని కార్మిక, కర్షక రంగానికి తీరని లోటు. భావి తరాలకు గొప్ప స్ఫూర్తి ప్రదాత ఏచూరి. ఏచూరి లాంటి అతి కొద్దిమంది మాత్రమే తమ జీవితాలను సర్వం ప్రజల కోసమే త్యాగం చేస్తారని నిరూపించారు. మానవేతిహాసంలోని అన్నిరకాల శాస్త్రాలు, ధర్మాలు పరోపకారార్థం పాటుపడమని బోధిస్తున్నాయి. 'పరోపకారార్థం ఇదం శరీరం' అన్నారు. మనిషి మరణానంతరం అవయవ దానం నేటికాలంలో విశిష్టమైనది. ఒక వ్యక్తి అవయవ దానంతో 8 మందికి ప్రాణదానం చెయ్యొచ్చు. ఇచ్చిన మాట కోసం శిబి చక్రవర్తి తన శరీరాన్నే ఫణంగా పెట్టినట్లు పురాణాల్లో కథ. అలాగే ఓ పరమార్థం కోసం దధీచి తన వెన్నుముకనే అర్పించారు. అలాగే ఏచూరి కూడా వైద్య పరిశోధనల కోసం తన భౌతిక కాయాన్ని అప్పగించి చరితార్థుడు అయ్యారు. మరణానంతరం అయినా తమ శరీరంలోని అవయవాలను దానం చేయడం ద్వారా కొందరికైనా పునర్జన్మ ప్రసాదించవచ్చు. అవయవదానం అంటే మరణాన్ని గెలవడం. శరీర దానం అంటే? ఆ మరణాన్ని జయించడానికి అవసర మైన పరిశోధకులకు విజ్ఞానాన్ని ప్రసాదించడం. మొత్తం శరీరాన్నే వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం దానం చేయడం మరీ ఉత్తమం. అలా ఎంతమంది చేస్తున్నారు. జ్యోతిబసు దగ్గర నుంచి సీతారాం ఏచూరి వరకూ ఎందరో కమ్యూనిస్టులు మరణానంతరం తమ దేహాలను పరిశోధనలకు దానం చేశారు. ప్రజా పోరాటాల్లో బతుకుతూ,ప్రజాసేవ కోసం జీవితాలను త్యాగం చేసే మహానుభావులు చివరకు మరణానంతరం తమ దేహాన్ని సైతం ప్రజాసేవకే అంకితం చేస్తారు. ఇకపోతే సీతారామ్ సిద్ధాంతం వేరు కావచ్చు..ఆయన బాట వేరు కావచ్చు. కానీ నిస్వార్థ రాజకీయ వేత్త. అన్నింటికి మించి మన తెలుగువాడుగా..మానవతా విలువల ను అణువణువునా పుణికి పుచ్చుకున్న మహోన్నతుడు. అయినా మనకు సోయిలేకుండా పోయింది. ఆయన మరణాన్ని పెద్దగా లెక్కలోకి తీసుకోలేదు. తెలంగాణలో ఆయన చనిపోయిన రోజే ఇద్దరు ఎమ్మెల్యేల తన్నులాట పంచాయితీతో టీవీలు, ప్రసార మాధ్యమాలన్నీ ఆ వార్తలకే ప్రాధాన్యం ఇచ్చాయి. కనీసం అక్కడ ఓ మహానేత నిష్క్రమణ జరిగిందన్న జ్ఞానం రాజకీయ పార్టీలకు కూడా లేదు. తమ స్వార్థం కోసం వీరు వీధిన పడ్డారు. ఆ పార్టీల అధినేతలు కూడా వారిని పిలిచి మందలించాల్సింది పోయి..మిన్నకున్నారు. ఎపిలో కూడా ఇదే పరిస్థితి కనిపించింది. కేవలం సంతాప ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఒక్క చంద్రబాబు మాత్రం మరునాడు ఢిల్లీ వెళ్లి ఏచూరి భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. ప్రధాని మోడీ సహా కేంద్రమంత్రులు ఎవరు కూడా పెద్దగా నివాళి అర్పించిన దాఖలాలు లేవు. బిజెపికి సిద్ధాంతపరమైన విభేదాలు ఉండవచ్చు. కానీ తోటి పార్లమెంటేరియన్, ఓ పార్టీ అగ్రనేత చనిపోతే వెళ్లి నివాళి అర్పించాలన్న సంస్కారం చూపించలేక పోయారు.

# రాజకీయాలకు దూరంగా యూనివర్సిటీలు

**విద్యారంగ నిపుణులను విసిలుగా నియమిస్తాం: లోకేశ్**



**అమరావతి:** ఏపీలో గత ఐదేళ్లుగా రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిన విశ్వవిద్యాల యాలను సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. దీనిలో భాగంగా రాజకీయాలకు అతీతంగా విద్యారంగ నిపుణులను వీసీలుగా నియమించేందుకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. పరిశోధనపై దృష్టి సారించి, ర్యాంకింగ్స్ మెరుగు పరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వర్సిటీలను జాతీయ, అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలన్న సంకల్పం ఉన్న ఆచార్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 28 చివరి తేదీ అని ఆయన తన ఎక్స్(ట్విటర్)లో తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు

**రేవంత్‌ను కలిసి చెక్కు అందించిన చిరంజీవి**



హైదరాబాద్: వరద బాధితుల సహాయార్థం పలువురు ప్రముఖులు సాయం అందజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రముఖ నటుడు చిరంజీవి రూ. 50 లక్షలు విరాళం ఇచ్చారు. రామ్ చరణ్ తరఫున మరో రూ.50లక్షలు అందజేశారు. ఈమేరకు సీఎం రేవంత్‌ను కలిసి చెక్కులను ఇచ్చారు. అమర్ రాజా గ్రూప్ తరఫున సీఎం సహాయనిధికి మాజీమంత్రి గల్లా అరుణ కుమారి రూ.కోటి విరాళం, సినీ నటులు అలీ రూ.3 లక్షలు, విశ్వక్ సేన్ రూ.10లక్షలు అందజేశారు. సినీ నటుడు సాయిధరమ్ తేజ్ రూ.10 లక్షలు, గరుడపల్లి ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ సంజయ్ గరుడపల్లి రూ.25 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా ఇచ్చారు.